
శ్రీ



టీక

(ఏకాదశీ మహాత్మ్య [illegible])

అవసరాల శ్రీ [illegible] గారిచే

రచియింపఁబడినది.

ప్రకాశకుఁడు

కొండపల్లి వీరవెంకయ్య

బుక్సెల్లరు, రాజమండ్రి.

రెండవకూర్పు 1000 ప్రతులు.


కాకినాడ.

కొండపల్లి చినఘనపతిరావుగారిచే

కాకినాడ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1925.



ఈ నాటకమునందు వచ్చు పాత్రములు.

పురుషులు.

రుక్మాంగదుడు—కథానాయకుడు.

నారదుడు } మునులు.
సూతుడు }

యముడు.

చిత్రగుప్తుడు.

బ్రహ్మ.

విష్ణువు.

మహేశ్వరుడు.

ధర్మాంగదుడు—రుక్మాంగదుని కొడుకు.

మంత్రి.

స్త్రీలు.

మోహిని—కథానాయికి.

సంధ్యావళి—రుక్మాంగదుని పట్టపుదేవి.

చంద్రరేఖ—ధర్మాంగదుని భార్య.

సరస్వతి.

N. B. భటులు మొదలైనవారు సందర్భానుసారముగ వచ్చుచుందురు.

నాంది

శా. శ్రీరాముం డృషిసేవ్యమాన చరణుం

సేవింతు నశ్రాంతమున్

మారీచున్ బరిమార్చి తాటకిని జా

మర్దించె లోకంబునన్

తేకే మాడఁగఁ జోద్యమయ్యె నహహా

లీలన్ గదా బాలుఁడే

సీతాజాయుఁడు యాదిదేవుఁ డితఁడౌ


నే పీడ నెల్లప్పుడున్.

గీ. ఆ రఘుకులోద్భవుఁడు సదా క సమాదరించి

సకలశుభములు నిచ్చుచు క సచ్చరిత్రు

లైన, యీ సభాసదులను క ననవరతము

బ్రోచుఁగాక్షిత సీతక క పుడమిఁ బ్రేమ.



శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.



ప్రథమాంకము.



ప్రదేశము:—విదిశానగరమునందలి రాజసౌధము.

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు, మంత్రి]

రు—సచివవరేణ్యా!

సీ. సతతము హరినామ సంకీర్తన మొనర్చి
మెలఁగుటకన్నను మేలుకలదె?
నిరతంబు భక్తితో నీరజాక్షుని పాద
సేవఁ జేయుటకన్న శ్రేయమేమి?
అనవరతము మది నా మహావిష్ణునిఁ
బూజసేయుటకంటెఁ బుణ్యమేది?
నిత్యో మాహరమేసు నియతి నంజలిమోడ్చి
మ్రొక్కుచుండుటకన్న మోక్షమేమి?
గీ. కాక, ఫలమేమి? జన్మంబు కాకమాది
పక్షిజాలముల్ బ్రాతిము బ్రదుకవొక్కొ?

కర్మఫలమును దప్పించి కడకు ముక్తి
మార్గమునకుఁ ద్రోవ హరినామంబు సుమ్ము.

ఇంతియేకాక,

సీ. భక్తవర్గము లెట భజియించుచుందురో
యచ్చోటఁ దాండవ మాడుచుండు
సత్యవాగ్దీక్షతోఁ జరియించు మనుజుల
చెంతఁ జెలఁగు సదా శ్రీవిభుండు
పరులను దనవలె భావించి వర్తించు
సదయహృదయులను సమ్మతించు
సన్మార్గవర్తనుల్ సంచరించెడుచోట
పరవశత్వము నొంది పఱఁగునచట

గీ. ఆదిమధ్యాంతరహితుఁ డా యనఘు నీశు
వర్తనంబును దెలియంగ వశమె ? సురల
కైనఁగాక జలజగర్భు కైన నట్టి
దేవదేవుని మఱచినఁ దెరువు సున్న.

ఆహా! అనయమ్ము భక్తిమార్గపు దర్శకులై, యితరచింతలు లేక, నిబిడీకృతమైన నిర్జనారణ్యంబుల నివాసమేర్పఱుచుకొని, యానారాయణ పదారవింద సేవఁ జేయుచుఁ గొందఱు వాయువును భక్షింపుచును గొందఱాకునల మాహారముగఁ గైకొనియు, జీవించుచుండెడి, యా మహామునీంద్రుల పుణ్యమేమని వర్ణింపఁగలము ? అందువలననే యా మహానుభావుండగు పరమేశ్వరుఁడు, సదా భక్తులఁదరిఁ జేరి, కొల్చుచుండును. ఎన్ని సంపదలున్నను, నెన్ని యిహలోకసౌఖ్యము లొనఁ గూడుచున్నను నామహాత్మునిఁ గొల్వకున్న నిరర్థకమేకదా.

మం — ఇక్కారణంబుననే యాభగవానుఁడు తనకును దనభక్తులకును వేఱులేదని నుడువుచుండును.

ఋ—

సీ. కమనీయ మణిమయ । కనక సౌధము లేల ?
శ్రీనివాసుని పద । చింత లేక
మూల్యంబుఁ గనలేని । మోటువస్తువు లేల
శ్రీహరిఁ గొల్వక । చెలగుచున్న
వివిధరీతులఁ గన్న । విద్యల వేటికి
పద్మాక్షు చరితముల్ । పఠన లేక
నిండార భుజియించి । నెగడొందు తనువేల
సర్వేశు భజియించు । శక్తి లేక
గీ. అన్నియు నిరర్థకంబు లౌ । యనఘ వీడ
పాపవహ్నిని దాటఁగ । వలను పడునె?
సకల మాతఁడె యనియెంచు । సన్మునీంద్రు
లెల్లఁ బొందరే సౌఖ్యంబు । లెల్ల వేళ.

రం—మహాత్మా! ఎల్ల వేళల మీకడనే యుండి, మీ సేవఁ జేయుటచే నెంతయు ధన్యుఁడ నైతినిగా. అందువలననే పుణ్యాత్ములఁ దరిఁ జేరినంతనే, పుణ్యము లభించునని చెప్పెడు బుధుల పలుకు లనృతములగునా ?

—మంత్రివర్యా ! మన రాజ్యమునం దెల్లరును, బాలనంబున సుఖములందుచు, సంతసమునఁ గాలముఁ బుచ్చుచున్నారలే ?

ం—ఎట్టికొఱఁతలును లేక యున్నవారలు.

ఏమరియుండనోప రెప్పు । డెవ్విధిఁ జాతమటంబుఁ దల్చినన్
పామరులాది సర్వజన । భావన లేమని విన్నవింతు మీ
నామమె యెంచు భక్తిమెయి । నమ్రత జూపుచు మ్రొక్కుచుందు రే
ప్రేమను గాంచునట్టి నృపుఁ । బ్రీతిని గొల్వరె ? యెల్లరున్ సదా.

రు—ప్రజలసుఖమే మనకు సుఖకరము. వారికి దుఃఖము సంభవించిన మనకుంగాదా? అట్టి ప్రేమయే లేనియెడ నృపునికి నరకము వాసముఁజూపనుగాదే? ఎట్టి పాతకములైన నేటులనో విడనాడ నగునుగాని, రాజు మదాంధుఁడై పాలనమున నజాగరూకతతోనుండి పాలితులఁ హింసించుచుండిన నామహాపాప మెన్నిజన్మములకైన విముక్తియగునా? ఇదియుఁగాక 'యథా రాజా, తథా ప్రజాః' అను శాస్త్రోక్తిగ, రాజునడవడికనొప్పింపునో దాని ననుసరించియే ప్రజలును వర్తింపుచుందురు. నిరంకుశులు ... ప్రసంగించి రాజ్యమేలుచుండఁ గొందరలును, రాజున కపవాదములను ఘటిల్లురా?

మం—నన్నింతగఁ బెద్దఁజేసి పల్కిన నేనెవ్వఁడను? ఇదంతయుఁ దమ కటాక్షమే కాని, వేఱొండుకాదు.

[ప్రవేశము: సేవకుఁడు]

సేవ—రాజేంద్రా! ఎవ్వరో యొకముని వచ్చి ద్వారమువద్ద వేచియుండెను.

[రాజు వేగి వందనములర్పించి, తోడ్కొనివచ్చి యుచితాసనాసీనునిఁగఁ జేయును]

రు—మునీంద్రా! భవద్దర్శనంబున నేనును, నా రాజ్యములోని ప్రజలెల్లరును పావనత్వము నొందితిమి.

గీ. ఎట్టినోములు నోచఁగ నిట్టిఫలము
కూడెనో నేఁడు మునీంద్ర కోర్కెలన్ని
తీరుతఱుణము ప్రాప్తించెఁ దెలుపవశమె
నాదు సంతస మిప్పుడు న్యాయశీల.

నూతుఁడు—రాజా! నీయొక్క సద్గుణము లెంతయో కాలమునుండి వీనులవిందుగ వినుచు, నెన్నఁడు నిన్నుఁగందునోయని వేచియుండ

నేటికి సమకూరెను. నీ రాజ్యపాలనము చక్కఁగా జరుగు చున్నదా? అందఱును సుఖంబుగ నున్నారా లేరా?

హ—చిత్తము. మీబోంట్ల సంయమీంద్రుల కృపవల్ల నేయిక్క ట్టులు వచ్చెడు సాహసించునా? శక్తివంచన లేక నీతితో ప్రజా పాలన సేయుచుంటిని. మునితిలకమా! ఎంత కాలమునుండియో నాకొక కోర్కె కలదు. దానిని దీర్చుకొనుటకు సమయము వచ్చెను. నాయందుఁ గృపాంతఃకరణులై, నాసంశయమును దీర్ప వేడెదను.

వి—దీనికింతగ సంశయింప నేల? సత్వరంబుగఁ జెప్పుము.

హ—స్వామీ! సకలశాస్త్ర పారీణులకైన నెఱుఁగరాని యంశము లెవ్వైనఁ గలవా? మహాత్మా!

క. అక్షయము నెఱుంగాని యేకీతి నన్నుచోటఁ
భక్తవరులను జేరంగఁ బ్రజలకెల్ల
అట్టివస్తువ కెండ దానిని బడయవలయుఁ
దెల్పి కావవే మౌనీశ ధీరచరిత.

సూ—(తనలో) ఆహా! ఏమి యీతని భక్తి! ఈతనియందు నాకెంతో హృదయం బెంతయు నుల్లాసంబునఁ బొంగుచున్నయది. (ఆలోచన నభినయించి ప్రకాశముగా) రాజేంద్రా! నీవడిగిన ప్రశ్నంబునకుత్తరమును జెప్పుటకు నేను సమర్థుఁడను. అయినను, నేను చెప్పెడి విన్నట్టియుఁ జూచినను సహింపఁజేయునట్టియుఁ బరమాత్మ స్వరూపమును గ్రహింపఁ జాలునట్టియు నుపాయము కలదు. దానిఁ జెప్పెదను. శ్రద్ధతో నాలకింపుము. మోక్షమునకనేక సాధనములున్నవి. అందు ముఖ్యమైనవియు, సత్వర ఫలముకలదియు నగు తపము నీవాచరింపుము. అదే యంతిమ వేద

సీ. పాపఘోరాటవిన్ ౹ బరిమార్ప గొడ్డలి
యనఁదగు రాజ! యీ ౹ వ్రతము సుమ్ము
దుఃఖావులంబగు ౹ దుర్భరసంసార
వారధిదాఁటను ౹ బ్రవతము సుమ్ము
ఆశ్రయించినవారి ౹ కాదరణమొసఁగి
సకలకోర్కులనిచ్చు ౹ చనెడువ్రతము
జలజాక్షు మెప్పించి ౹ సాయుజ్యమును జేర
శుభ్రమౌ త్రోవ యీ ౹ సువ్రతంబు
గీ. అదియె యేకాదశీవ్రత ౹ మనఁగ నొప్పు
నెన్న శక్యమె? శక్తిని ౹ నిహపరముల
సర్వసౌఖ్యంబు లొనఁగూర్చి ౹ సంతసంబు
నిచ్చి కాచును రాజేంద్ర ౹ యీవ్రతంబు.

రు—(మహాముని పాదములమీఁదఁ గొఱఁగి) పతితపావనా! కడుధన్యుఁడనైతిని. ఏమి నాభాగ్యము! ఇదియేకదా సుదినము. ఏనిప్పుడు సంతసాంబుధి నోలలాడుచుంటిని. ఆర్యా! దాని నొనర్పఁదగు విధానమును దెలియఁజేయఁ బ్రార్థించుచున్నాఁడను.

సూ—ఇందశక్యములగు పను లెవ్వియును లేవు.

గీ. దశమినాఁ డేకభుక్తము ౹ ధరణిపాల!
భక్తి నేకాదశిని నుప ౹ వసముండి
జాగరముఁ జేయ రాత్రిని ౹ జనును బిదప
ద్వాదశిని నన్నదానంబుఁ ౹ దల్పవలయు.

ఇట్లు పీడక భక్తియుక్తముగఁ బ్రతియేకాదశిని వ్రతముఁ సల్పిన నందువలనఁ గల్గెడు ఫలమింతింతయని చెప్పవశముకాదు. ఇది నీపూర్వపుణ్యఫలవశమున లభించెను.

రు—మహాప్రసాదము.

గీ. దన్యు లెంతయు చేసిరే । దాల్మి నుండె
నాదుమానసం బిప్పుడు । నరకకూప
మెట్లు దాఁటుదునోయని । యెంచుచుంటిఁ
గలరె? ననుఁబోలు ధన్యులు । కరుణహృదయ!

సూ—రాజా! ఇక నేఁబోయివచ్చెదను. శుభములు కల్గుఁగాత.

ర—చిత్తము.

(సూతుఁడు నిష్క్రమించును.)

ర—మంత్రిశేఖరా! చూచితివా ఈమునీంద్రుని దర్శనమగుటచే నెట్టిఫలము చేకూరెనో? అశాశ్వతములగు నీయిహలోక సౌఖ్యమునఁబడి యెన్నినాళ్ళున్నను దనివితీరునా? అందువలననే జ్ఞానేంద్రియంబు లడుగునిడ భయమందుచుండును.

చం. అనయముఁ దప్పకుండ వ్రత । మాచరణంబ దగుభక్తియుక్తిగన్
యొనరుపఁగల్గు ముక్తి యిది । యొప్పగునంచుఁ బ్రజల్ వినన్ సదా
మనమున నిల్పి యావిధిని । మానక యాచరణంబొనర్ప శా
సనమును బెట్టి నొప్పగును । సమ్మతియే యిది సద్గుణోత్తమా.

మం—(వినయముతో) భూమిపాలా! మీకన్న నెక్కుడెఱుంగుదునా? ఇందుచే నందఱును భగవానుని కరుణకుఁ బాత్రులగుదురు కాదా! తప్పక యట్లొనర్పఁదు.

ర—రేపే కృష్ణాదశమిదివసము. ఈదినమునను, ఇంపివియ పల్లెలకుఁ జెల్లవగునటుల నాయాజ్ఞగఁ జాటఁబనుపుము.

మం—చిత్తము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

యవనిక జారును.

[తెరలో]

ఇదంటహో! వినండి ఈ యేకాదశిని. రేపే కాదని. ఈవేళ యొక పూటమాత్రమే భుజించి, రేపు ఉపవాసముండి, యెల్లుండి పారణ చెయ్యాలంట. ఇది రుక్మాంగద మహారాజుగారి యాజ్ఞ. అట్లుచేయకపోతే శిచ్చిత్తారోహో! (అని డప్పునొకదాని వాయించుచు దండోరా వేయును)



ద్వితీయరంగము:—భజనమందిరము.

[రుక్మాంగదుఁడు, కొందఱుభక్తులుం గూడి భజన సేయుచుండును.]

రు—(స్వామి కెదురుగ నిలచి)

ఉ. స్వామిరో! నిన్మదిన్ గొలతు । సాఁగి మొనర్పఁగ నీవ్రతంబు నే
పామరుఁడన్ గృపన్ సతతముఁ । బాలనఁ జేయుము భక్తపోషకా
ఏమఱియుండనోప మఱి । యేవిధిఁ గష్టము లెన్నిబుట్టినన్
కామముఁ బాప నీవెగతి । కాచినఁ గావక యూరకుండినన్.

సీ. ఎన్నాళ్లు నీనామ । మింపార భజియింతు
నావేళ నూతన । మమరుచుండు
ఏక్షణంబున నిన్ను । నీక్షించుచుందునో
సకలంబు నీవయై । సంస్మరించు
ఎన్నఁడు నిన్బూజ । యింపు దీరఁగఁ జేతు
నదియె నాసుఖములఁ । కాటపట్టు
నిన్మదిఁ గొల్వక । నీచవృత్తులఁ బోవఁ
గలనైన మఱువను । గమ్మలనయిన

గీ. సర్వసముఁడవు దేవ! యీ । సకల మీవె
కనులఁ దెఱచిన సృష్టియౌ । కనులమూయ
నాశనంబగు లోకముల్ । యీశ! నామ
తప్పిదంబుల సైపవే । తాల్మితోడ.

దేవాదిదేవా! ఈప్రపంచం బెవ్వనిచే సృష్టింపఁబడెనో, యెవ్వని మాయచే నిండి కపటనాట్యము జరుపఁబడుచుండెనో, భక్తపరాధీనుం డన నెవ్వఁడొప్పునో, యట్టిపరమాత్మ స్వరూపుఁడవు నీవేకదా మహాత్మా! తండ్రీ! అనంతముగ నీసర్వజీవకోటి కాధారభూతుఁడ వీవుకాదా? నీనామ మెన్నిమాఱు లుచ్చరించినను దనివితీరునా? ఎన్నిసారులు నీపాదములఁబట్టి భజించినను, వీడిపోవ బుద్ధిపోడమునా? ఓపరబ్రహ్మస్వరూపా! ఆదిమధ్యాంత రహితుఁడా! నిత్యానంద నిత్యస్వరూపా! నీకు నమస్కారము. తనయులయందెట్టి తప్పిదములున్నను సైరించి బ్రోచుట తండ్రులకు విధికాదా?

(అందఱునుగలసి భజనసేయుదురు.)

[ప్రవేశము—నారదుఁడు]


ఓహో! ఏమిది? ఎచ్చోటఁ జూచినను బరమేశ్వరుని నామముఁ బఠనసేయువారలే. ఏప్రాంతమునఁ గాంచినను నేకాదశీవ్రతములొనర్చి, పారణసేయువారలే. ఎక్కడఁతిలకించినను నన్నదానములే.

రుక్మాంగదునివంటి భక్తులీకాలమున నెవ్వరీలోకంబున నున్నట్లు కాన్పింపదు. తానొనర్చుటయేగాక, తనరాజ్యము నందంతటిచేతను జేయించుచుండెను. ఇఁక నాయమునిలోకము నిరర్థకమే.

అయినను యీరాజేంద్రుని భక్తి యెంతవరకునిల్చునో, తఱచి చూడవలెను. అప్పుడుకదా నిజమైనభక్తుఁడని తలఁచుట. ఇందులకేమి సేయవలయును? (ఆలోచన నభినయించి)

తెలిసినది. ఇప్పుడేపోయి, యాకోరికను నెఱవేర్చుకొందును. ఇందువలన, నన్నియు సమకూరుననుట నిక్కము. పాప మారాజేంద్రు నకారణముగ నిడుమలముంచు టేటిన్యాయము. అయిననేమి? కీర్తివడయును.

(నిష్క్రమించును.)



శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.

ద్వితీయాంకము.

యమలోకము.

[ప్రవేశము:—యముఁడు, చిత్రగుప్తుఁడు]

య—చిత్రగుప్తా! ఈరీతి నెన్నఁడును నిరర్థకులమై కాలమునుబుచ్చి యుండలేదు. ఆరుక్మాంగదమహారాజెంతటి పుణ్యాత్ముఁడోకదా! తానేకాక, తనరాజ్యమునఁగల ప్రజలందఱిచేతను, వ్రతములలో నెల్ల నుత్తమంబగు నేకాదశీవ్రతమును జేయించుచున్నాఁడు. అందుచే మనకును జాలభారము తగ్గినది.

[యమభటులు లోకనిఁ గత్తులతో ముందునకుఁ ద్రోయుచుఁ దోడ్కొనివత్తురు]

య—చిత్రగుప్తా! ఈతఁడెప్పు డెట్టిపాపము లాచరించియుండెనో తెల్పుము.

చి—(పుస్తకము నొకదాని నిటునటుఁ దిలకించుచు) యమధర్మరాజా!

గీ. తల్లిదండ్రులపల్కులు తలఁప కెపుడు
అన్న మిడకుండె నీపురు షాధముండు

ధర్మమనుమాట నెఱుఁగను ॥ ధర్మరాజ!
అట్టిదుష్టబుద్ధియుసుమ్ము ॥ యరసిచూడ.

ఇంతియేగాక, బ్రాహ్మణకులమం దుద్భవించియు మత్స్యమాంసములను దినుచుఁ గల్లు సారాయిలను ద్రావుచు, మత్తెక్కి తిరుచుచుండెనేకాని యొక్కనాఁడైన నాభగహానుని నామమైనఁ దలఁచి యెఱుఁగనిపాపి; మిత్రులకపకారముల నెంచుఁ గృతఘ్నుఁడు; పట్టెడన్న మితరులకుఁ బెట్టని కుటిలస్వభావుఁడు.

య—భటులారా! ఈపాతకుని గొనిపోయి, వాడియగు అంపములచేఁ గోసియు, రక్తవాహినులనుంచుచును, గొడ్డళ్ళచే శిరమును ద్రుంచియును, క్రిమికీటకాదుల నాహారముగ నిచ్చుచును బాధింపుఁడు. దీసికొనిపొండు.

జీ—అయ్యో! ధర్మరాజా! బుద్ధి జాడ్యంబున నట్టిపనులొనరించియుంటిని. ఈమాఱు క్షమింపుము. ఇంకెన్నఁడిట్టి దుర్వ్యవర్తనలఁ గలనైనఁ దలఁపను మహాత్మా!

య—ఇఁకెన్నఁడుఁ జేయకుండిన నింకెన్నఁడిట్టి శిక్షయే లేకుండును. ఇప్పటి కనుభవింపక తీఱదు. భటులారా! వేలయీకాలయాపన వేగముగఁ గొనిపొండు.

(యమకింకరులు జీవునిఁ గొనిపోవుదురు.)

నారాయణ నారాయణ నారాయణ భగవన్
నారాయణ నారాయణ నారాయణ శ్రీమన్

[అనిపాడుచు నారదుఁడు ప్రవేశించును]

య—(లేచి భక్తివినయములతో) మునికులతిలకా! నారదా! నమస్కారము.

నా—ఇష్టకామ్యార్థసిద్ధిరస్తు.

యమ—ఆర్యా! త్రిలోకసంచారులకు మీకు, ఈ ప్రాకృతలోకంబునఁ గల క్రొ
వింత లేమైనఁ దెలుపవేఁడెదను.

నా—వింతల కేమి గాని, యీ లోకమే వింతగఁ గానిపించుచున్నది.

ఉ. పాపులు లేరొ యీభువిని ? బ్రహ్మయు నంగనగూర్పఁ జాలరో?
ప్రాపుసపీడ నెంచితివొ ? పాపము లెల్లఁ బరార్థమయ్యె యీ
రూపముఁ జూడనేల యిఁకఁ ? గొప్పరులసంఖ్యయుఁ హెచ్చుచుండు
పాపముపుణ్యమంచు నెఱిఁ ? బన్నిన నోఁపను మెట్లులోకముల్?

యమ—నారదా! మీకుఁ దెలియని ధర్మములు కలవా? అయినను
చుంటిరి కానఁ జెప్పెదను వినుఁడు.

గీ. సత్యశీలుఁడు సద్గుణ సచ్చరిత్రుఁ
డనఁగ నొప్పు రుక్మాంగదుఁ డవనిఁ గలఁడు
అతఁడే కాదశీవ్రత మాచరించు
నెల్లవేళల భక్తితో నెల్లకాల.

అతఁ డొక్కఁడే యట్లు చేయుట సహజము. ప్రజలందరి చేతను గూ-
డ నట్లు చేయించుచున్నాఁడు. అందువలన నా కించుకయుఁ బనిలేక నిర్వ్యాపా-
రముగ నుంటిని.

నా—(తనలో) ఇది యే సమయము. ఈతని నిప్పుడు పురికొల్పెదఁ
గాక. (ప్రకాశముగా) ధర్మరాజా! ఏమి? నీవట్టివాఁడవు. రా
లేదా? మూర్ఖులవతమేమి? భూమిని పెన్నగఁ గాని భోగంబు
లనుభవించుచున్నతులై రాజ్యాధికారులమని దాయని ధర్మాంధులై యో
యోగుల వివశతను గనకయున్నారు. ఇట్టి నాస్తికులైయు ధర్మ
పరిపాలనయం దాఁకితేఁకిన వాఁడవు నీకే యిట్లనుకొనిన నేమని
వాఁడవు?

యమ—మునీంద్రా! అట్లు కాదు.

సీ. పరమేశు నిత్యము ॥ భక్తితోఁ గొల్చుచుఁ
బరఁగుచునుండెడి ॥ భక్తులచెట
అన్యభామలు తల్లు ॥ లనియెంచి వర్తించు
పావను లందఱా ॥ పడ్జలఁజూడ
ఎట్టిమాపద్దైన ॥ నెనుమంతయు ననత్య
మాడిరెఱుఁగని ॥ యుత్తమజనము
రాజాజ్ఞ జరబాఁట ॥ రాదని తలపోసి
సంచరించెడు మహా ॥ సద్గుణులును
గీ. అట్టిపుణ్యాత్ములను జేర ॥ నగునె నాకు
దుష్టులున్నను బట్టియుఁ ॥ దోయఁ జాలు
నరకకూపమెకాని యా ॥ నళినగర్భు
గోరిభజించువారిని ॥ గూడవశమె.

నా—నే నమ్మఁజాల.

య—నామాటలు నీకు విశ్వాసమే లేకయున్న నాసృష్టికర్తనే యడిగిన నాపల్కులయందలి సత్యమును గ్రహింపఁజాలుదువు.

నా—ఏనొక్కఁడనే పోఁగలనా? ఇద్దరమును బోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

రెండవరంగము:—సత్యలోకము.

[ప్రదేశము—బ్రహ్మయు, సరస్వతియు.]

స—నాథా! ఆనిష్ఠనెన్నిమారులు విన్నను, సాంగము కాకుండుటయేగాక, తనివితీరుట లేదుగదా! ఈనాఁ డాత్రిగూర్చి, వింతయగు నొకకథను జెప్పుఁడు.

బ్ర—తపస్వి!

సీ. ఆమహావిష్ణు చరితంబు । లక్షముఖంబొప్పు
వినినకొలఁది నీచులకును । వినుఁగొల్పుఁ
దెలుపశక్యమె నాకును । తెలిసినంత
తేటపఱిచెద విను మతి । ప్రీతి కాదె.

ఆమహానుభావుఁ డెన్నియో యవతారములఁ దాల్చెను, తాల్చునా న్నాఁడు, తాల్పఁగలఁడు. ఆతని మహిమంబులఁ గన నెవరికిని సాధ్యము కాదు. తొల్లి యొకమాఱు, సురాసురులకు శత్రుత్వమేర్పడె. నసురుల మడియింపను, సురల కెన్నఁడు మృత్యువు లేకుండఁ జేయునని తలపోసి యాదవమాధవుఁడు తనమాయచే రాక్షసావళినిఁగూడఁ బురికొల్పి, సముద్రంబున నమృతంబు కలదనియు, దానిఁద్రావిన, జావు కలుగదనియు బోధించి, దేవతలచేతను, రక్కసులచేతను, మందరగిరిచే వారధిని కలగింపఁజేసెను. అప్పుడందుండి యనేక వస్తుసముదాయ ముద్భవించెను. వాటినన్నిటిఁ జెప్పినఁ జాలకాలము పట్టును. కొన్నిటిని జెప్పెదను వినుము.

హాలాహలము పుట్టి లోకంబులెల్ల దహింపఁజేయుచుండ, హరుఁడు దానిని మింగివైచె. మఱియు పదార్థము లనేకము లుద్భవింప, నవి రాక్షసులందుకొనిరి. కడకు నమృతకలశ మొకటిదొరక దానికై సురాసురలు పోరఁదొడఁగిరి. ఆసమయమున మాయలమారియగు నా మాధవుఁడు మోహినీవేషముదు బూని, నిశాచరుల నెల్ల మోహింపఁజేసి తానుబంచియిచ్చెదనని వారినొప్పించి యాకలశమును గ్రహించి రాక్షసులనెల్ల మోహాబ్ధిని ముంచి యామృతమంతయు దేవతల కొసంగెను. అట్టిపక్షపాతము చూపుటవలననే యాతనికి భక్తపక్షపాతియను పేరు గల్గెను.

స—ఎంతయు ధన్యురాలనైతిని.

[ప్రవేశము—నారదుఁడు, ధర్మరాజు.]

(ఉచితాసనముల నధిష్ఠింపఁజేసి)

బ్ర—ఏమిది? మీ రిరువురును గలిసి వచ్చుటచే నేదియో కార్యార్థులై యేతెంచినట్లుఁ దోఁచుచున్నది.

నా—మాలో నొకానొక సంశయము గల్గినది మీవలనఁ దీరునని యిందుఁ జేరితిమి.

ధ—ఈవే కదా సృష్టికర్తవు. అందుచే మర్త్యలోకమునఁ గల నరుల వర్తనంబు లెట్లుండునో తెలియఁజాలుదువు. కాన, మాతగవుఁ దీర్పుము.

బ్ర—ఆవృత్తాంతమేమియో తెల్పకున్నఁ బ్రత్యుత్తర మెట్లు చెప్పగలను?

నా—ఏనింతకు మున్నితని లోకమునకుఁ బోవ నా నరకకూపమున నొక్క జీవియైన లేకుండెను. అందులకుఁ గతం బేమని యడుగ, నిప్పుడా పృథ్వి రుక్మాంగదుఁ డను రాజు, నిత్యసత్యవ్రతమును గొనసాగించుచు, ననంతఫలము నిచ్చునేకాదశీవ్రతమును సల్పుచు నల్లరిచేతను జేయించుచుండుటచేఁ దన కెల్లవేళలఁ దీరిక కలిగినదని నుడివియుండెను. రాజు లెక్కడనైన నన్నృతమాడని వారు కలరా? అని సంశయము గలవాఁడనైతిని. నీదరిఁ జేరుట కిదియే కారణము.

బ్ర—నారదా! నీవు నుడివినట్లు రాజు లెందఱైన నుండవచ్చునుగాని రుక్మాంగదుఁ డట్టివాఁడు కాఁడని నొక్కి వక్కాణింపవచ్చును. ఆతఁడు సదయహృదయుఁడు నిత్యము పరమేశ్వరునే ధ్యానించుచుండును. ప్రజలను గన్నబిడ్డలభాతిఁ గాపాడుచుండును. ఎన్నఁ డనృతమాడి యెఱుంగని పుణ్యాత్ముఁడు.

నా—జనకా! మీరిట్లు నుడివిన నేమను వాఁడ. ఇందుల కేమైనఁ దగిన నిదర్శనమును జూపినఁగాని నాసంశయము తీరకుండును.

బ్ర—(ఆలోచన నభినయించి.)

[జగన్మోహినియను నొకవనితను సృష్టించును.]

నా—(తనలో) అహా! ఏమి? యీతని సృష్టి వైచిత్రము? ఈబ్రహ్మ మానసపుత్త్రి యెట్టివానినైన మోహింపఁజేయుననుట నిక్కము. ఇందుచే రుక్మాంగదుఁ డవ్రతమూనిన నాకోర్కె నెఱవేఱి నాపంతము చెల్లును. అట్లుకాదేని యామహాత్ముని కీర్తి ముల్లోకంబులఁ బ్రకాశించును ఏమైన సంతోషమే.

జగ—(బ్రహ్మనుగాంచి) జనకా! నన్నేల సృజించితివి? నేఁజేయఁదగు పనులేమియో యానతింపుఁడు.

బ్ర—పుత్త్రీ! నీవలన నొక్కమహాకార్యము జరుగవలసియున్నది. ఇందులకై నిన్నీసమయమున సృష్టింపవలసివచ్చెను.

జ—ఏమది?

బ్ర—గీ. ధరణి రుక్మాంగదుండను ధన్యుఁడొకఁడు
పఱఁగునాతఁడు భక్తుఁడై పలుతెఱఁగుల
మోహమునఁబొంది యాతని మోసపుచ్చి
వన్నెకెక్కుము పుత్త్రికా బయలువెడలి.

జ—(విచారము నభినయించుచు) ఇదియా! నేఁజేయఁదగు కార్యము. నాయందుఁ గృపాంతఃకరణులై నన్నుఁ బంపుఁడు.

బ్ర—ఇందు నీవు శంకింప నగత్యము లేదు. కనుపుణ్యాత్ముఁడగు నాతని జేపట్టితివేని తప్పక స్వర్గసుఖము లందఁగలవు. ఈజన్మతోనే నీకు ముక్తిలభించును.

గీ. సంశయంబును విడుము సంయమీంద్ర
నాతనికిఁ గూడ నిహపర యాశలన్ని
తీఱుఁగావున జనుము మందు వేఱుపేర్మిఁ
చెల్లవలదింక నాయాజ్ఞఁ దప్పవలదు.

తృతీయరంగము:—అరణ్యసీమ.

[ప్రవేశము:—నారదుఁడు, రుక్మాంగదుఁడు.]

రు—మహాత్మా! యింక నెంతదూరమేగవలయును?

నా—రాజా! త్వరపడెద వేల? సమీపించుచుంటిమి.

రు—ఆర్యా! ఇట్టి దారుణారణ్యంబున, మనుజులకుఁ జొరనశక్యమగునట్లు, యిచ్చోట నాదేవాలయముండుట కేమికతము?

నా—ఏమంటివేని, తెల్పెదను వినుము. అతీతమగు నీమాయాలోకన కౌతుకంబున, నెన్ని యోవాంఛలు కల్గుచుండ మోహవారధిని మునింగి, భక్తిమార్గావలంబకులగుటయే దుర్లభము. ఇతరములేమియుఁగన్నులకుఁ గాన్పింపకున్న నట్టియాసక్తియేపుట్టదనుట నిక్కము.

రు—అందువలననే మునీంద్రులెల్ల నిట్టిప్రదేశముల నివాసమేర్పఱచుకొని, తప మాచరించుచుందురు.

నా—అందువలననే—

రు—అయ్యా! నాయీ రాజ్యభారమునువీడి, మీవంటి మహామునీంద్రులచెంతఁజేరి, నిరతము భక్తితో నాభగవానుని ధ్యానింపుచు, వర్తింప బుద్ధి వొడముచున్నయది.

నా—(తనలో) ఓహో! ఈతనినెట్లైన భక్తినుండి మరల్పవలెనని, మేమెంచుచుండ, నంతకంతకు వృద్ధియగుచున్నయది. ఏనిందూరక తలపోసితినేకాని, నిరర్థకమగుట సత్యము. అయిన నొప్పించి చూచెదను. ఈ రాజేంద్రుఁడు పరకాంతలఁ గలనైనఁ దల్పని యట్టిమహానుభావుఁ డేరీతి నామోహినిని గామించునోకదా.

రు—నారదమునీంద్రా! ఏమియో మనమునఁ దద్దయుంచుచున్నటులఁ దోఁచుచున్నది.

నా—ఆలోచింపఁ దగుకార్యము లెవ్వియును లేవు. వడివడిగాఁ బోదము రమ్ము.

రు—చిత్రము. మునీంద్రా! ఈ ప్రాంతమున నెచ్చటనుండియో మనుజులసందడియగుచున్నది. అదేమియో తెల్పవేడెదను.

నా—అది యొక మునియాశ్రమము.

రు—అందొక మాఱేగుదమా ?

నా—వలదు. ఇప్పటికే చాలతడవైనది. తిరిగివచ్చువేళఁ బోయిచూడవచ్చును.

రు—అట్లైనఁ బోదము నడువుడు.

(ఇరువురును నిష్క్రమింతురు.)





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

వేక

ఏకాదశీ మహాత్మ్యము.

తృతీయాంకము.

అరణ్యమున నొక దేవాలయము.

[మోహిని పూజలు సలుపుచుండ, రుక్మాంగదుఁడు, నారదుఁడు ప్రవేశింతురు.]

రు—ఆర్యా! ఇదియేనా మీరుడివిన దేవాలయము.

నార—అగును. రాజా! యిచ్చోట,

గీ॥ భక్తిమెయి పూజలను జేసి । పరఁగుమన్న
సిష్టకామ్యార్థ సిద్ధిని । నెన్నదరమె
దేవదేవునిఁ గొల్చెడి । ధీరులెవరు?
ఆపదల్ కడపియు ముక్తి । నంద లేవొ?

రు—ఏమి నాపుణ్యము? లోనికేగుదమా?

నా—అభ్యంతరమేమి? పోయి దేవుని దర్శింతము రమ్ము.

(ముందు నారదుఁడు, పిదప రుక్మాంగదుఁడు లోనికరుగుదురు)

(రుక్మాంగదుఁడు మోహినిఁగాంచి) (నిష్ఠురపాటుతో నారదునిగాంచి

రు—ఆర్యా! ఈబోటి యెవ్వతెమో?

సీ. పూర్ణిమశశిబింబ మో యనను మెప్పెడు
నగుమోముకాంతులు నల్దిశలను
వెదజల్లుచుండగా వేల్పుకత్తెయొ కాక
యింపుండు జనులజా యిలను వెల్గొ
భగవతారాధనల్ భక్తిత్రోసలుపంగ
గల్గియుండెను యిట్టి కాంతి కనుల
మిరుమిట్లు గొల్పుచు మేరమీరి యునుండె
కలఁతజనించెను కాంతయెవతొ

గీ. కలరె యిట్టివనితలెందుఁ గలచిచూడ
పాపమైనను వెఱువక పల్కుచుంటి
యిట్టివెలయాండ్రఁ జేపట్టు టరసిచూడఁ
బూర్వజన్మనొనర్చినఁ బుణ్యమెంతొ.

నా—అగును. ఈమెను దప్పక జగన్మోహినియనదగు.

ఉ. సుందరనీలకాంతులతో సోయగమైన శిరోజముల్ వడిన్
అందముఁజూపమించు వద నాంబుజమంటుచు గేలిసేయగన్
మందముత్రోడ [redacted] నహా మారుతమెంతయొ సామ్యమై యటన్
వింతను జేయఁజూడవయొ వేడుకకైనను నేత్రపత్రముల్.

(సందడిచే వెనుకకుఁదిరిగి వారినిగాంచి దిగ్గునలేచి నిల్చును.)

రు—(మోహిని సౌందర్యముఁజూచి తనలో)

చం. వడివడిఁ జెంతకన్పి యటు భామిని త్రోయగవాలుచూపులన్
కడుముదమందు మానసముఁ గప్పఁగఁజొచ్చెను నంధకార మి
య్యెడ ననుఁ గాచిప్రోవఁదగు నింతివి నీవగుఁగాదె న
న్నిడుములఁబెట్టఁ బాడియని యెంచుటసెల్లునె కాంత యీవిధిన్.

ఆహా! ఏమి? యీ వనితా సౌందర్యము ఈమె లావణ్యమును వర్ణింప నాదిశేషునకైన శక్యమగునా? దగ్గరకుఁ బోయి యడుగుదునా? అడిగిన దేవకాంతయైనఁ గినుకఁబూని శపియించునేమో? ఏమిసేయుదు వాఁడ. ఏమైనను ముందుగ నీమెయెవరో యరసెదఁగాక.

(ప్రకాశముగా)

గీ. వనితయెవ్వతె వీవమ్మ? వనమునందు
జేరి చరియింప నొంటరిఁ జింతలేమి?
నిండుజవ్వనివగునట్టి నెలత నీవు
పూజలను జేరఁ గతమేమి పువ్వుఁబోణి.

నా—(తనలో) ఈతఁడు నిజముగ మోహమునఁ దగుల్కొని యంధుఁడయ్యెను. నే నవలకుఁజని, వీరిసంభాషణలఁ దిలకింతును. (నిష్క్రమించును.)

రు—మోహనాంగీ! పరులతోఁ బల్కనని శపథమూనితివా? నీ వృత్తాంత మించుక తెల్పుము.

మో—(రాజువైపునకుఁ జూచి) మీరలెవ్వరు? ఏదియో నెపంబున, భగవతారాధనా ప్రమత్తనై యున్న మగువనగు నాయెడనంత మరయునంతటి హేతువేమి?

రు—వనితలైన నేమి? పురుషులైన నేమి? ఎవ్వరో తెలియఁగోరుట తప్పిదమా. నాపేరు రుక్మాంగదుఁడందురు.

మో—(సిగ్గునభినయించుచు మెల్లగ) రాజులకుఁ గన్యకల నొంటిమై గాంచిన మోహించుట సహజగుణమేకదా.

రు—ఈమె పల్కులెంత చమత్కారముగ నున్నవి? ఈమె నుడువుల చేతనే, కన్యకయని బోధపడుచున్నది. ఓకన్యకారత్నమా! ఈ వెవ్వరవు? నీ నివాసంబెయ్యది?

మో—(తనలో) ఈతనిఁ గొంతవరకు నాకలఁగొల్పుచుఁ గాలయాపనఁ జేసి, నాయిష్టానుసారముగ వర్తింతునని, శపథమొనర్చిన పిదపఁ జేరెదను. (ప్రకాశముగా) రాజా!

గీ. నిత్యసత్యవ్రతుఁడ వఁట ✱ నీతియగునె
యొంటిమైయున్న నాఁబోఁటి ✱ యింతులనిటు
పలుకరింపఁగఁ జెల్లునే ✱ పార్థివేంద్ర
చాలుఁజాలును దరలుము ✱ సచ్చరిత్ర.

రు—(ఇంచుక విచారముతోఁ దనలో) ఎంచిచూడ నీమెకుఁ బురుషవాంఛయే యున్నటులఁ దోపకుండె. అట్లుగాక యీమగువ తొలుతదన మనంబెఱిఁగింపకుండ నిట్లు నన్ను వంచింపఁజూచుచుండెనో? ఏమనితలచుటకును వీలు చిక్కకుండె. అయిన నిట్లు పలికి చూచెదగాక. (ప్రకాశముగా) కాంతా!

గీ. పోక సల్తునే యిచ్చోట ✱ పొలతి నిన్నుఁ
బోలి వ్యర్థంబుఁ జేతురే ✱ భువిని మనుజు
లెల్లఁ బోవిడ యౌవ్వన ✱ మింతయైన
నాపురంబొనర్తురే యిట్టి ✱ కాననముల.

మో—(తనలో) భువి నెంతటి ధీశాలురైనను, యెట్టిభక్తిపరులైనను వనితల వలలంజిక్కని వారుండుటయే యరుదు. అందువలననే, యీధాత యీకార్యమును జక్కపఱుప నన్నుఁ బుట్టించెను. ఇంతటితో నేనెట్లు మదిఁ దృప్తిఁ జేసికొనఁదగును. ఒకవేళ నాయెడ నీతఁ డెట్టి వాంఛతో నున్నను, తనభక్తిని, నిత్యసత్యవ్రతమును మానకున్న నేమిసేయుదానను. శక్తివంచన లేక యోడింప యత్నించెదను.

రు—సీ. ఈనాతి వదనాబ్జ ✱ మేమని వర్ణింతు
ముద్దుఁ గొనుచుఁటుంచు ✱ మోహాపుచ్చె

తృతీయాంకము.

సోక్కును జేర్చుచుఁ । జెక్కిలి నొక్కుచు
మక్కువ ముద్దాడ । మనసుపుట్టె
ఈచాన కెమ్మోవి । నింపార నంటియు
నధరామృతాపాన । మందఁ బుట్టె
ఈయింతి కన్దోయి । నెట్లు ముద్దిడనగు
మరునివంచనఁ బుట్టి । మనసువచ్చె

గీ. నట్లు నిత్యంబు నీరామ । నంటఁ జేరి
స్వర్గలోకమున కెనయౌ । సౌఖ్యమునర
నీచెలినిఁ బొందకుండిన । నేమిఫలము
భారమా కాదె లోకము । బ్రదుక నేల?

మో—(పూజలచాలించి లేచి ప్రదక్షిణ మొనర్చుచుండును.)

రు—సీ. ఈకాంతిదా మోము । నింపార గడియక
యుదుతర సంపద । యున్ననేమి?
ఈచెలి చనుగవ । నీ చేతు లంటక
ఘనమగు రాజ్యంబుఁ । గాంచనేల?
ఈరామ కన్దోయి । నోరూర ముద్దాడ—
కున్న నీలోకంబు । నున్నకాదె?
ఈభామ కెమ్మోవి । నెనసి నంటగలేని
మోహం బదేలను । పుడమి నింక?

సకలభాగ్యంబు లనుగంటి । చనగవలయు
యింతికా యిది మరుని పూ । బంతి కాని
బొమ్మకా యిది బంగరు । బొమ్మకాని
పిడి మొట్టులదాఘము । వెడలి పుటికిం
అమ్మో! మోహా మంతకంత కతిశయించుచున్నదే.

ఉ. ఏగతిఁడాయఁజూతు మఱి యీసతి నెట్టులఁ బల్కరింతు నీ
లాగునఁ గుందుచుండగను లాలనఁబుచ్చుదు యెట్టులోర్తు నే
యాగడమిందుఁ జేరునొకొ యార్తిని సొక్కుచు నున్నవాఁడ నా
యోగము యెట్టులున్నదొకొ యుర్విని నిల్వగ శక్యమే యిఁకన్

ఈవనిత దేవకాంతయో లేక యీవనదేవతయో కాక దేవభామినియో యైయుండనోపు. కాకున్న, నీరూపలావణ్యము లెట్లుండును! అయ్యో! మరునిశరములు మనమును గలంక మొనర్చి కుందింపఁ జొచ్చెను.

ఉ. ఓనలినాక్షి! వీక్షణము లోయని యెంచితిఁగాని బాణముల్
మానసమందుఁ జేరి నను మారునివంకను జేరఁజేసె నీ
కానన మంధకారమనఁ గన్నులు కానఁగఁ జాలకుంటి నా
యానయుఁ గల్గు నీకు హృదయాబ్జము వ్రక్కలు సేయఁబాడియే.

ఓ కాంతారత్నమా!

సీ. కనికరంబున నన్నుఁ గావఁగఁ బ్రార్థింతుఁ
దప్పించు మీయార్తిఁ దమ్మికంటి
మదనుని బాణముల్ మాయఁజేసియు నిపుడు
చూపవే నీకృప సుదతి యింపు
అధరామృతాపాన మాశదీరగ నిచ్చి
మాన్పవే తాపంబు మధురవాణి
రతికేళి నను బుచ్చి రంజిల్లఁ జేసియుఁ
గావవే జీవముల్ కాంత నీవు

గీ. మోము, మోమునఁ జేర్చియు ముద్దుఁగొనవె
కరములనుబట్టి బిగియారఁ గౌఁగిలించి
చింతఁదీర్పవె యోయింతి కంతుబాధఁ
జేర్చి సొక్కించఁదగునె యో చిగురుబోణి.

రు—— (ఉత్సాహవృత్తము.)

చాన దొంగిలించి మనము ♦ చనగఁ జెల్లునే యిటుల్
మానఁజాలఁ గౌఁగిలిచ్చి ♦ మాన్పు నాదు తాపమున్
మనగవశమె మరునిశరము ♦ మానసమును జీల్పఁగాఁ
చనగనగునె తడవదేల ♦ సారసాక్షి బ్రోవుమా.

మో——చాలుఁ జాలిదేటిపల్కు ♦ సరసమానె రాజుకున్
స్త్రీలఁగాంచి యొంటినుండఁ ♦ జేరనెంచ భూవరా!
మేలమాడ నొప్పనింక ♦ మీఱుఁదొడఁగెఁ జ్వాలున్
ఏల యిట్లు కుంద రాజ ♦ యేగుమయ్య వేగమే.

రు—— వెడలి పురికి మనగనగునె ♦ వెలఁది నిన్నుఁ బాసి నీ
తోడుకల్గియున్న నిపుడె ♦ తోయజాక్షి మరలెదన్.

మో——పుడమినాథ! యిటకురాగ ♦ బోటు లెవ్వరుండిరో
వెడగు వీడి వెడలుమింక ♦ విబుధులకును జెల్లునే.

అయ్యో! ఈవనితారత్నము నన్నుఁ దనమాయను జిక్కఁజేసి నేనెంత మోదీనుఁడనై వేడ నిరాకరించుటయేగాక బుద్ధిగఱపుచున్నయది. ఇఁక నేనెట్లు తాళి మనియుండనోపుదును ?

హా! విధాతా! నీసృష్టివై చిత్రమెంతయు వర్ణనాతీతముకదా. ఈరీతిఁ గాంతలను సృజించి మోహవారధిని ముంపఁజూచు టేటి న్యాయము? ఈబోటి నేమహామహుని కర్పింప నుద్దేశించి యుంటివో కదా! (విచారముతో) ఏ నే నాఁడేల యీవని కీ నారదమునీంద్రునితోఁ గలిసి రాఁగోరితిని? వచ్చితినిబో యీదేవాలయమున నీకాంతాదర్శన మేలయయ్యె? అయినను భగవద్భక్తిని బూజించు నీసుదతి నేలకోరియుంటిని? ఎంతయు సంకటమగుచుండెను. ఇప్పు డీచింతతో నేఁ బురికేగినను

యీవాలుగంటినే యెల్ల వేళలఁ దలఁచుచు మోహపాశానుబద్ధుఁడ
తుదకు తద్ధ్యానంబుతోనే జీవముఁ బాయుట నిక్కము.

హా! సుమశరా! నీకు నేనొనర్చిన నపరాధమేమి? నన్నిటు
లందఁ జేయ నీకు నిదియే సమయమా? నిన్నననేల? తొల్లి నేనొనర్చి
పాపదవానలమునఁ బడిమ్రగ్గుచుండ నీవేమిచేయఁగలవు. నీవు
నీవానర్పఁబూనుట తప్పగునా? ఏమైనను నగుఁగాక. ఈ నారీమ
ణిడిన నసువులపిడుట సత్యము. ఎట్లైననేమి? ఈమెను బ్రతిమాలి, నా
నియ్యకొనఁ జేసెదను. ఒకవేళ నామె శాపమే యొసంగినందువలన దగ్ధు
నౌదునే కాని యూరకపోనేల? (ప్రకాశముగా) సుదతీరత్నమా! ఈరీ
గతినత్యమానిని యిడుమలందఁ జేయుట తగునా?

మో—నిన్నెవ్వ రిడుములందమనిరి?

రు—నీ సోయగము.

మో—పరస్త్రీల వాంఛింప న్యాయమగునా?

రు—కన్యవుకదా! పరస్త్రీ వెట్లగుదువు?

మో—కన్యలైనను మానసంబున నింకొకని వరించియుండిన.

రు—అట్లుమానస మెట్లు తెలియనగును?

మో—తెలిసికొనకుండ నేల త్వరపడవలె?

రు—మోహాంధకారున కవి యెట్లు తలపనగును? నీవింతకుము న్నెవ్వ
వరించియుంటివి?

మో—నాకోర్కె నెఱవేర్పువానినని యింతకుమున్నే తెల్పియుంటి
లేదా?

రు—అట్లైయైన నాయందు దోషారోపణఁ జేయుట చెల్లునా?

మో—ఎందువలనఁ జెల్లకుండును?

రు—ఏనే యందులకు సంసిద్ధుఁడనై యున్న—
మో—ఉన్న యెడ నేమిలాభము ?
రు—మఱేమి యనవలె?
మో—అనినమాటను దప్పకుండవలె.
రు—అట్లే యుండెదను.
మో—తమయక్క—ఱ తీరువఱ కంద ఱీరీతి నేయందురు.
రు—అందఱివలె నన్ను నెంచియుంటివా?
మో—ఓహో! అగును! ఇతరులైన బాలకునిచే వంచనకల్గునేమో యనియైన లేక తోడివారలలో నవమానము ఘటించునని యైన శంకించెదరు. మీరు రాజులగుటచే నట్టిశంకలుకూడ నక్కఱ లేదు.
రు—(తనలో) ఏమి? ఈమె చమత్కృతి ఎదుటు త్తరమీయఁజాలకుంటినే (ప్రకాశముగా) నీకట్టిశంకయున్న నేమిశపథ మొనర్చుమన్న నొనర్చెదను.
మో—ఇప్పుడందుముల కొడంబడి సమయమువచ్చెడు వేళ వెనుదీసిన—ఎవ్వరినైన నమ్మవచ్చుఁగాని నృపులనుమాత్రము నమ్మఁబొలు లేదు.
రు—ఎందువలన?
మో—తొలుత నెన్నియో శపథములొనర్చి, తుదకు స్వాతంత్ర్యులగుటచే నేదియో నెపమునఁ గప్పిబుచ్చి యొనర్పకుందురు. ఇదియు గాక రాజకార్యానుసంధరులై యొక్కొక్క—వేళ నితరములన్నియు మఱతురు.
రు—

సీ. సఖియయో నీవగు నే సాంగత్యమేకల్గ
నితరవాంఛలఁ గోర నే నెటులనగుదు?

మోహనాంగిరో నీదు । ముద్దుమోమును గని
వేఱువనితఁ జూడ । వేడ్క కాదె
పడఁతిరో నినుఁబట్టు । భాగ్యంబు కలుగఁగ
నితరభాగ్యము లేల । యిలను గాంచ
అతివ నీకౌఁగిట । నలరుచుండఁగ నింక
నేలనే రాజ్యంబు । యడుగ నేడ
గీ. నమ్ముమీ నాదుపలుకులు । నాతి మిన్న
పలుగ శక్యంబె నినుఁ బాసి । ప్రాణముండ
నీదుకోర్కెల నెఱవేర్చి । నెలఁత యెప్డు
సంతసంబును గూర్చెద । సత్యమిదియు.

మో—(తనలో) ఈతఁడింక నాపలను దగుల్కొనెననుట నిక్కువము. ఇఁకఁ జింతఁబుచ్చుట పాడికాదు. అయినను సాంగమగు వరకు విఱ్ఱవీగుట తగదు.

రు—వనితా! ఇంకను సంశయమేల?

మో—

గీ. పొత్తు కలియునందాకను । పురుషులెంతొ
మక్కువఁ జూపి పలుకులు । నిక్కమనుచు
జేరఁగఁ జూతు రావైని । చెలియ తీరుఁ
గోరికలఁ దీర్పఁ జూడరు । కోపమంది.

రు—చాలుఁ జాలు. బ్రతిమాలిన కొలఁదిని మోహినీ యొక సంశయమును గల్పించుకొన్న నేమని ప్రత్యుత్తరమీయఁగలను.

(మోహిని అటనుండి పోఁబోవునట్లు నటించును)

రు—(తత్తరముతో నిట్టూర్పుఁబుచ్చుచు) మందగమనా! ప్రత్యుత్తరంబీయక యిటులఁ బోవనెల్లునా? కడకు నీ వెవ్వతెవో తెల్పి పొమ్ము.

మో—(వెనుకకుఁ దిరిగి) రాజా! నా నామము మోహినియందురు. ఇఁక నే నేగవచ్చునా?

రు—పోయెదనన్న నేమనువాఁడ? నీతలిదండ్రు లెవరు?

మో—రసికాగ్రగణ్యా! నేను బ్రహ్మ మానసపుత్రిని—

రు—ఇట్లు కన్యవై యెంతకాల ముండ నెంచితివి?

మో—(సిగ్గు నభినయించుచు) నాకోర్కె నెఱవేఱునందాక.

రు—అన నర్థమేమియో తెలియఁజాలను.

మో—అనఁగా నాయిష్టానుసారము వర్తించు పురుషుఁడు లభించువరకు.

రు—(తనలో) ఈమె యిష్టానుసారము వర్తించు పురుషుని వరించునఁట! ఏమిది? ఏమికోర్కెలను గోరునోకదా! అయిన నేమి, వనితలెల్ల వేళలఁ దమ సుఖములఁ గోరుచుందురే కాని, వేఱొండేమి వల యునందురు? ఏవంకల కోడంబడిన జేపట్టునని యె కదా, యీమెమాట యందలి యర్థము. (ప్రకాశముగా) ఓసుదతీ తిలకమా! ఇఁక దాఁచ నేల? నీవంకల కియ్యకొందును. ఎవ్వరినో యడుగ నేల? నన్నే కూడి సకలభోగంబు లనుభవింపుము.

మో—ఈరీతి నెందఱెందఱో పల్కియుండిరి.

రు—అందఱివలె నే నన్నును యెంచుట న్యాయమా? వినుము. వారధు లన్నియు నొక్కమాఱు ఇంకినను, సూర్యచంద్రులు గతులఁ దప్పిచరించినను, భూమ్యాకాశంబులు తలక్రిందైనను నే నెన్నఁ డనృతమాడఁజాలను.

గీ. రాజ్యసంపద పోయిన రమణి! సకల
భాగ్యభోగంబులను నీకె బడసియున్న
ననృతం బెన్నఁ డాడను నిజము నమ్ము
నీకుమాటను జనమాట నెంచి నమ్ము

(అని చేతను జేయివైచును.)

మో—(దరిం జేరి నమస్కరించును.)

రు—(ఆమెచేతినిగ్రహించి) కాంతా! ఇప్పుడుకదా నాకనంతమగు
నానందమొదవినది. ఏమినాభాగ్యము.

సీ. ఇదికదా యానంద మొదఁజాల్చిన ట్టించు
సమయమయ్యెను నాకు సన్నుతాంగి,
చేపట్టనా లేక చింతలఁబుచ్చెదో
యుంచు నెంచితిఁ గద యతివమిన్న
కనులఁ గాంచినదాది కాంతరో నినుఁజేర
నుంకించుటకాని యొప్పుకలదె?
పద్మాక్షిరో యిట్లు బాస యొనర్పఁగఁ
దొలుత నే తెల్పిన దోసమేమి?

గీ. కఠినహృదయులు తలఁపఁగఁ గాంతలెందుఁ
దగునె యీరీతిఁ జరియింపఁ దరుణి కలఁత
నొందఁజేయ నే మనువాఁడ యిందువదన
కోరి సుఖియింప కీరీతి కోర్కెలేల?

మో—ముందుగనే పలికివచ్చినఁ జుల్కనఁజేయుకుందురా? మగవార
లెన్నఁడును ముందుగనమ్మి, మనస్సును జేతనుంచరాదు. ఇప్పు
డైననేమి? ఎటులనో, మీ వలను జేర్చుకొంటిరిగాదా?

రు—కాంతా! మనమిక పట్టణమునకుఁ బోవుదమా?

మో—నాథా! ఇక్కడున్నంతకాలమే కాని, పట్టణంబునకేగిన వెనుక,
నేను జ్ఞప్తినుందునా? రాజులకెల్ల వేళల పెద్దభార్యయనిన,
ప్రేమ మెండని వింటిని.

రు—తన్వీ! అట్లెన్నఁడును దలఁపకుము. కొంతకాలమున్న, నన్నియు
నీకే బోధపడును.

మో—నాథా! మీకింతదనుక బిడ్డలెందఱు కలరు?

రు—సదయహృదయుఁడును, సచ్చరిత్రుఁడును, నిరుపమాన లావణ్యముచే నెగడొందువాఁడును, బరులను వసువ శోభిల్లించి దయఁ గాంచువాఁడును, తలిదండ్రుల యాజ్ఞను దాఁటనివాఁడును, నాటలనైన బొంకు లెఱుంగని వాఁడునగు నొక్కఁడే పుత్రుఁడు కలఁడు.

మో—అతని నామము

రు—ధర్మాంగదుఁ డందురు.

మో—ప్రాణేశ్వరా! ఇఁకను దడయ నేల? పోవుదము లెండు.

రు—గాయక శిఖామణీ! వచ్చి చాలతడవైనది ఇఁక బోవుదమా?


నా—(తనలో) ఓహో! ఉత్తేఁ డీతెు వలనోఁ సిగ్గోయెనే. ఇంత నుండి, ఏని చరిత్రమంతయు మాఱును. స్త్రీశములన్నియు నొక్క మూల నుండవలసినదే. ఏ కార్యము సమీపించుచున్నది. ఈ మోహినిఁగూడ, మదోన్మత్తుఁడై, స్త్రీకుఁ దేయవలెననో లేక యింకఁగూడ విజయముకొఱకో జాచెను గాక. (ప్రకాశముగా) రాజా! ఆజ్ఞకు బద్ధుఁడను. ఈమెను గాంధర్వంబున గ్రహించితివా?

రు—(ఇంచుక సిగ్గు నభినయించుచు) అగును.

నా—రాజాధిరాజవగు నీకేమికొఱఁతలు కల్గును?

(నిష్క్రమింతురు.)





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

మోహినీరుక్మాంగద

అను

ఏకాదశీ మహాత్మ్యము.

——————

ప్రథమాంకము.

అంతఃపురము.

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు, మోహిని.]

రు—తన్వీ! నిన్నటిరాత్రియందు నొక కల గంటిని. అప్పటినుండి నామనసు చేఁతలంబునను కలఁతనొందుచున్నది.

మో—ప్రాణేశ్వరా! కలలు కల్లలగుచుండును గాని నిజమగునా? అందుల కింత భీతినొందనేల? అట్టికలయేమి?

రు—ఏనొకనాఁడు వేటకై కాననమృగవ్యాకులంబగు నొకయడవికి మృగయావినోదార్థము పోయి యుంటిని. అందుఁగొన్నిటిని వేటాడి దప్పి నొక నదీప్రవాహముచెంతకేగి విశ్రమించితిని. కొంత వడికి తరుగుల్మాదులచే నిబిడీకృతమైన నావింధ్యాటవి యగ్నిచే దహింపఁబడుచు నన్నుఁ జుట్టుముట్టెను.

మో—పిదప—

రు—తరువాత యే తెరువునఁ బోవనీయక బహుగవుసఁ బ్రాణంబులఁ గాపాడుకొన ప్రయత్నించితిని. కాని నలువంకల చుట్టుముట్టెను

మంటల సముదాయమే యగుటచేఁ బ్రాణంబులఁజేతఁ దాల్చి
యెటుఁబోవను దోఁపఁగానక తుద కా పరమేశ్వరుఁడే దిక్కని
చేతులుమోడ్చి మ్రొక్కఁదొడఁగితిని. ఆతని కరుణాకటాక్ష
వీక్షణములచే నాయుస్సు చల్లారి యసువులు మేననిల్చెను.
అంతటితోఁ దెల్లవారి మెలకువకల్గినది.

మో—ఇం దశుభ మేమికలదు?

రు—కట్టకడకు శుభముకల్గినను నట్టికష్టము లొదవునో యని భయ
మగుచున్నది.

మో—ధీరచిత్తులగు మీరలే యీరీతిఁ గలలకు వెఱచిన నీజనుగాంచి
నంతనే భీతినొందు మగువలఁ జెప్పనేల? నాథా! ఇందుల
కేమికాని నిన్నటిదివసమున దాసీ మీతో నేకాంతముగ బ్రస్తా
వించు సంగతులేమి?

రు—వింత లేమియు లేవు.

మో—(ఇంచుక క్రోధముతో నటించుచు) అగును. నాతో నేలచెప్పె
దరు? పోనిండు. ఇందులకే నా నన్నుఁ బరిణయమాడినది. నేను
ముందుతనే చెప్పియుండ లేదా? ఇంతకును బూర్వజన్మాంకురం
బగు పాపఫల మనుభవింపక తీఱునా?

రు—ఓహో! ఇంతమాత్రమునకే యిన్నినిష్ఠురోక్తులఁ బలుకవలెనా?
నిన్నుఁజేకొనినదాది యొకక్షణకాలమైన నంతఃపురమును విడి
చితినా? మన సచివుం డెన్నిమారులు రాచకార్యములు
పెక్కులున్నవనియు నొక్కమాఱు రమ్మనియుఁ గబురునంపి
నను నిన్ను విడిచి వెడలితినా?

మో—అయిన నిన్నటి వర్తమాన మేమి?

రు—ఒకమహావిషయా యత్యావసరమగు కార్యముండుటచేఁ బవటివేళ
నైన నొకసారి వచ్చిపొమ్మని కబురు. అహో! నీమోహపాశమునఁ జిక్కి

యిట్లు పేర్కొఁజేసితి నేకాని యాకాంతవలెబోలిన పతివ్రతాశిరో
మణు లెందైనఁగలరా?

సీ. ఏక్షణంబున నన్ను ॥ వీక్షింపకుండెనో
సకలంబువీడెను ॥ నన్నుదాంగి
ఏరినంతన జేరి ॥ చెలువొప్ప నక్కమా
విధమునఁ జరియించు ॥ విరియబోఁకి
పరులు దూషించిన ॥ భావించకుండెడి
సకలసద్గుణరాసి ॥ సదయహృదయ
పతిమాట కెన్నఁడు ॥ బదులుచెప్పనియట్టి
పతివ్రతామణియైన ॥ భామినియును

గీ. అట్టిజవరాలి విడితి ॥ నఘముకాదె
మోహవారధి నేమున్గి ॥ ముద్దుమోముఁ
గాంచనైతిని యిన్నాళ్లు ॥ కడకు నెక్క
మాఱుకూడను యెటులోర్తు ॥ మానవతియు.

మో—(తనలో) ఈరాజేంద్రునిఁ బరీక్షింపఁదగు కాలముసుముందున్నది. అంతకుమున్నగ సీతని పట్టమహిషిని నరసెదఁగాక. (ప్రకాశముగా) రాజా! నావొక కోర్కెగలదు. దానిని దీర్చెద నంటిరేని తెల్పెదను. కాకున్న మాటవెల్లడి యెందులకు?

రు—నీకోరిక యేది నెఱవేర్చుటలేదు?

మో—అట్లైనఁ దెలుపమందురా? వినినపిదప వెనుకకుఁదీయుదురేమో.

రు—అట్టి యసత్యవాదిని గాను.

మో—మీప్రియపత్నిచే నొకమాఱు నూడిగములఁ జేయించుకొన నిచ్ఛకలిగె.

రు—అయ్యో! యిదేటి కోరిక? ఏమైనను జేయకున్న నాయందు దోషమారోపించఁదగునుగాని పరులచేఁ జేయింపఁగలవాని

నేనెట్లు వక్కాణింపనగుదు. ఆమెయు నీవంటిది కాదా? నిన్నా మె కుపచారములు చేయుమన్న నడంబడునా? కాన, దీనిని విడుము. మఱెట్టిదానినైనఁ దీర్చెదను.

మో—ఇంత చిన్న కోరికనే దీర్పకుండెడి వారిక దేనిని దీర్పఁగలరు. ఆమె పరమపతివ్రతా శిరోమణి యనికదా యింతకుమున్నె నెక్కువక్కాణించి యుంటిరి. అట్టిదైన మీమాటను జవదాటునా? అట్లొనర్చుట మీకే యయుక్తమనియెదువ రాదా? ఆమె పై నేరారోపణఁ జేయుటెందులకు?

రు—అయిన నిప్పటికే పిలిపింతును. ఎవ్వరచ్చట?

[ప్రవేశము:—దాసి]

దాసి—ఆర్యా! ఏమి సెలవు?

రు—నీవుపోయి దేవి నొకమాఱు రమ్మని, నా యాజ్ఞ నెఱుంగఁ జేయుము.

(దాసి నిష్క్రమించును.)

రు—(తనలో) ఈ దేవి నా మాటను వినినంతనే యెట్టినీచకార్యములకైన నొడిగట్టును. అయ్యో! ఎట్టి దుర్తన మాచరింపుమని నుడువ వాఁడను. అందులకు మది నొంతగా నుండునో కదా. ఇంతకును యీ మాయలోకంబున మోహమును మించిన, శత్రువింకొకటి కన్పట్టదుగదా. తొలుత నీ పెయుండుండెను మక్కువతో నన్నఁ గోనురాఁడ కుంగుమని శపథమొనర్చి యుంటిని. అందులకుఁ దప్పితినా, సత్యవాగ్భ్రష్టుఁ డాయెదనే కాక పాపపంకమున బడి మగ్గవలసిన వాఁడనౌదును. అదైవ మీరీతిఁ బోలిఁ జేసిన నఘ మనుభవింప నునటను వ్రాసియుండెను గాఁబోలును. ఎన్ని యిడుములనైనఁ బొందనగును గాని, యసత్యమునకు మాత్రము గురిఁ జేరనీయరాదు.

[ప్రవేశము:—సంధ్యావళీదేవి]

సం—నాథా! నమస్కారము (అని పాదములకు మ్రొక్కును.)

రు—(విచారముతో నేమియుఁ బలుకక యూరకుండును.)

సం—ప్రాణేశ్వరా! ఇట్లు పలుకకుండుటకు నేనొనర్చిన పాపమేమి?

రు—తలోదరీ! నీయెడ నెన్నఁడైనఁ దప్పులుకలవా?

సం—అయిన నేనింతయు ధన్యురాలను. నాకుఁ గలుగనున్న యీ సంకటం బేమి? నాథా!

రు—ఆ సంగతి తెలుపుటకు నోరాడకున్నది.

సం—అట్లు శంకనొందనేల? ఆ కార్యమెట్టిదైనఁ దప్పక మీ యాజ్ఞను వర్తినై చరించెదను.

సీ. తెలుపుఁడో నాథ! వేగమే । తెల్లముగను
శిరమునను దాల్చి యొనరింతు । సేవఁ జేసి
మెప్పు వడయుట కన్నను । మేలు కలదె?
చెప్పుచున్నను నాయాన । సిద్ధమిదియు.

రు—ప్రాణేశ్వరీ! ఏమి నీ భక్తి వినయములు? మోహాంధకారంబున మున్ని యీవనితను జేపట్టితిని.

సం—అందుఁ దప్పేమి?

రు—ఇప్పుడీమె యొకకోర్కెఁ గోరినది. అది తీర్పకున్న నసత్యమాడిన వాఁడనగుదును.

సం—ఏల తప్పవలెను?

రు—నీ కావిషయ మెఱిఁగింప నోరాడకున్నది.

సం—ఇట్టిచింతల నెన్నఁడును మనమున నుంచకుఁడు. నాయెడం దను రక్తులై సత్వరంబునఁ దెలుపఁగోరెదను.

రు—ఈ వీమెకుఁ గావలసిన సుఖచారమ్ము లొనర్చునట్లు.

సం—మోహినివలన భక్తితో దర్శన చేయుటకై (మోహిని చెంత కేగుచు) అమ్మా! ఏమిటిది?

మో—(తనలో) ఆహా! ఏమి! ఎంతో పవిత్రము. ఈ సాధ్వీమతల్లి శీలము [illegible]? [illegible] ధర్మాత్మ [illegible] [illegible]. ఏమైన నాకిక [illegible] భారము.

ధ—ఏనాటకరాజు [illegible] యిప్పుడే తిరిగివచ్చెదను.

(నిష్క్రమించును.)

మో—(పరిహాసముగా) ఇటువంటిచో కాళ్ళు నొక్కి పట్టుము.

సం—(ఇంచుకయును సంకోచించక కాళ్ళను బట్టనొత్తుచు.)

మో—(కొంతవడి కూరకుండి) ఏమే! యింతకాలముగా రాజుకు పెద్ద భార్యవుగా యుండియు యెట్టి సుఖము లేకపోయె [illegible] చెప్పుము, యిట్టి రాజు [illegible] సాంగ [illegible] [illegible] [illegible]. అట్టి పనికిరాదు [illegible] [illegible].

సం—అమ్మా! యిట్టి [illegible] సేవ [illegible] ఇంతవరకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] దివసము [illegible] [illegible] [illegible].

మో—చేతులు [illegible], [illegible] [illegible].

సం—మంచిది (అని [illegible] [illegible] [illegible] యిచ్చును.)

మో—([illegible] [illegible] [illegible]) [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?

సం—అమ్మా! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

మో—ఏమీ! నీకుఁ బని చెప్పుట నాదే తప్పు కాని, నిన్ననవలసిన పనియేమి? లోపలకేగి తేనేలేవా?

సం—అమ్మా! క్షమింపుము

మో—(విసుగుకల్గి) త్వరితంబుగఁ దెమ్ము.

(సంధ్యావళీ దేవి నిష్క్రమించును.)

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు]

మో—ఇంత త్వరితముగఁ దిరిగివచ్చితిరేమి?

రు—నిన్ను విడిచియుండలేక—దేవి యెటకుంటెను?

మో—నీటికొఱకుఁ బోయి రెండు ఘడియలైనది. ఇంకను రాలేదు.

[సంధ్యావళీ దేవి నీటితోఁ బ్రవేశించును.]

రు—(తనలో) అయ్యో! పట్టపుదేవియయ్యు, నీసద్గుణి పతిభక్తి వెల్లడించుచుఁ దోఁచినవిత కుపచారములఁ జేయవలసి వచ్చెను. హా! హా తపస్వీ! అనాఁ డేలా యటవికేఁ బోవలె, పోతినిబో యీమోహిని నాకన్నులకేలఁ గన్పట్టె? కన్పట్టెఁబో, యేల మదాంధుఁడనై యీపెను జేపట్టి, నాపె యిచ్చవచ్చినట్లు వర్తించెదనని శపథమూనితిని? ఇదంతయు నాపరమేశ్వరుని మాయయే కదా!

మో—ఇంత తొందరగ వచ్చితివేల?

సం—నిర్మలోదకమునకై నూతికేగి గొనివచ్చుటచే నింతక యాలస్యమైనది

మో—(తనలో) ఆహా! ఏమి యీపాతివ్రత్యము. మహాలోకవనితయైన, భర్తను దనకు వశపర్చుకొని, నాచే నిట్టియూడిగములఁ జేయించుకొనుచుండెనా? ఇఁక ముందు కర్తవ్యమేమి? (ఆలోచన నభినయించి) దేవీ! నీవేగుము. వలయునెడఁ గబురుసేయుదును; వెంటనే రావలయును సుమ్మా.

సం—అమ్మా! అట్లె వచ్చెదను.

(నిష్క్రమించును.)

మో—నాథా! మీరట్లు దూరమున నుంటిరేమి?

రు—(దరిఁజేరి) ప్రాణేశ్వరీ! మోహ మెంతటి ధీమంతునైనను, నొక క్షణమున దైన్యులుగ మార్చునుగదా. అదియే సర్వవిధముల సౌఖ్యము; ఆనందము; తుదకు నరకహేతుకరము.

మో—నరకహేతువగునా? అట్లైన సంసారులై యుండనేల?

(దప్పుధ్వని వినిపింప మాటలుమాని వినును)

రు—ఓహో! ఏనెంత యున్మత్తుఁడనై యుంటిని. (అని పోఁబోవును.)

మో—(పైనున్న చేలమును బట్టుకొని) నాథా! ఏమిది? యున్మత్తునివలె నేమియుఁ బలుకక పోవుచుంటిరి?

రు—(మాటాడక పోఁబోవును.)

మో—ఏమియో తెలుపక మీలో మీరు కుందుచుండ నేల?

రు—ఏమని తెల్పుదును! నిరత మేమహాపురుషునిఁ బూజించినఁగాని, భుజింపకుందునో, నిదురింపకుందునో, యింతయేల, ప్రతికార్యమును జేయఁబూనకుందునో, యట్టిపరమేశు నినుము మదోన్మత్తతచే మఱచియుంటిని. పాపమునకుఁ దావానంగువాఁడ నైతిని. దేవాదిదేవా!

గీ. తనయు నందునగల్గిన తప్పులన్ని
సైచి రక్షింపు మో దేవ సకలమీవె
కావె? వరదాయక, దాసుఁడ గరుణఁజూడు
పరమపూరుషా! నిన్ను నే భక్తిఁ దలఁతు

పరమేశ్వరా! నాతప్పులను మన్నించి రక్షింపుము.

మో—అట్లైనఁ దడవేల సేయవలె? వెంటనే చనుము.

రు—గుణముల వర్ణించితినే కాని, పోవుదునని చెప్పితినా?

మో—ప్రాణేశ్వరా! అటులనే శాస్త్రార్థమునడిగెదను. కాని యిప్పుడే తొందరయేల ?

రు—దండోరా వినలేదా? ఏనాఁటనుండియో కాలమునుండి, ఏకాదశీవ్రతము నతిభక్తియుక్తముగ సలుపుచుంటిని. రేపటిదినమున దశమికావున రేపు మొదలు మూఁడుదినములవఱకు నీచోటను జేరఁజాలను.

మో—హాహా! మీకున్నభక్తి, మోక్ష— యీనిమిత్తమును నిలువనోపను. అట్టిదేకాదశి మహాత్మ్య దినము లెట్లు గడుపఁజాలుదును ?

రు—తన్వీ! నీ వెంతయాక్షేపించినను నేనుఁబాలుఁడను గాను, యీవ్రతమును మానఁజాలను.

మో—నామనవిని వినరా? నామాటను మన్నింపరా? నిమిషమైనను మిమ్ముఁబాసి యుండనోపను.

రు—యీమాట వినుటలేకనా. పిమ్మట నప్పటియట్టుల సంతసింపఁబడిని జేయఁగను ?

మో—ఉపవ్రతమున కేమి? నెలకు రెండేకాదశులు వచ్చుచుండునుగదా! ఇంకెన్నాళ్లు సలుపవలెను.

రు—సమయమువీడిన వ్రతభంగము గాదా ?

మో—అయిన నేమగును?

రు—పాపము వచ్చును.

మో—ఫలముచెడును.

రు—ఎట్లన్నన ?

మో—తొలుత నన్నుఁ జేరుటనాఁ వ్రతముచెడునని నుడివియుంటిరా, ఇదియునుగాక, సత్యవ్రతముకంటె నిది మొక్కుఁడగునా? నేనెట్లు చెప్పిన నట్లొనరించెదనని వాగ్దానమొసఁగి యుండలేదా? కాని వెళ్ళుటకు వీలులేదు. సత్యవ్రతమునే విడనాడ నింక నబల నేమి

చేయఁగలను? మీవంటిరాజులే నీకిందప్పిన నీక పామరుల మాటఁ జెప్ప నేల?

ర—(ఇంచుక దీనవదనంబున) సఖీ! నా మొఱాలించి యీపరాకు నా యందనురక్తవై నన్నుఁ బ్రోవుము.

మో—పలుమాటలేల? మీరింకుండి పోఁ జనను.

ర—అమూల్యాభరణములఁ గాని, యుపపమాలాలంకృతులఁ గాని కోరనగునే గాని, యివియా వనితలుకోరు కోరికలు. ఇంతదనుక నీమాటనుమీఱి పతిశాంచితి గా? నాదేవిచే నాశికములఁ గూడ జేయించితినే. అట్టితఱి నన్నీ యంశంబునమాత్రము విడువవా?

మో—నాథా! నను మరు బారికివదలి పోఁ జెల్లు గా?

ర—వనితా! తిరుగ నాల్గవదినమున నొక్క యరనిముసమును, జాగౌనర్పక వచ్చెదనని నుడువుచుంటుట లేదా?

మో—నాకు వలయుఁ గోర్కులనీయక, వేళాం జెన్ని యొసంగిన నేమిలకు? ఇంత కష్టమేల? ఆనాఁడుమీరు శపథ మొనరించి యుండ లేదని యొక్కపల్కు పల్కిన నింతటినుండియు నేమియు గోరను. మీరిందుకయు శ్రమనొంద నగత్యము లేదు. పోనీ! అట్లేల చేయరాదు?

ర—ఆహా! ఎట్టి వైపరీత్యమగు కాలము ప్రాప్తించెను. ప్రేమాతిరేకంబున, గైకొన్న భార్యయే యీరీతి శత్రువై వతింపనేమి తెలుపుదు? అయిన నింకొకమాట బ్రతిమాలచూచెదను. కాంతా! నాయందు దయయుంచి యిదిగాక వేఱొండుకోరికను గోరుము. అదెంతటి కష్టనిష్ఠుర మైనను తప్పక నాచరించెదను.

మో—(తనలో) సమయము దొరకినది. ఈమాట యొన్నఁడీతని నోటి నుండి వెలువడునోయని, తహతహ పడుచు వేచియుంటిని. దైవానుగ్రహమువలన నడియుఁ దీఱెను. (ప్రకాశముగా) ఇత

రము లేవిదియైనఁ గోరినమాత్రమున నెఱవేర్చెదనని యొట్టినమ్మ వచ్చును. ఇది యింతయైనదికదా.

రు—(ఇంచుక యానందమున) తరుణీ! అల్లుకాదు. ఇదిగాక వేఱొం డెద్దియైన నాపరమేశ్వరుని సాక్షిగఁ దప్పక యాచరించెదను.

మో—సత్యముగనా?

రు—ముమ్మాటికిని సత్యము.

మో—మాట జాఱిన వెనుక నాలోచించిన నిష్ప్రయోజనముసుమా!

రు—అవన్నియు నీకేల? నీకోర్కెను దప్పక నెఱవేర్చెదను. ఇఁకేటికి సంశయము.

మో—సరియే! మీమాట కెనుకాడిన ముప్పుకదా. ఏమైనను దప్పదు. మీ కొమరుని శిరమును దునుమాడి నాకొసంగుడు.

రు—హా శివా! (అని మూర్ఛనొందును.)

మోహి—ఓహో! ఈతఁడు మూర్ఛను మునింగెనే. అయినను నాపనిఁ గొనసాగించుకొనక తప్పునా?

(సేదదీర్చి రాజులేచి విచారముతో.)

హా! పుత్రా! నీకెట్టి యిక్కట్టులు ప్రాప్తించెనురా తండ్రీ! తనయా! ఎన్నడును విలాసమునకైన నేను నుత్తరమీయని, సద్గుణ చారిత్రుఁడవే? తలిదండ్రులే దైవములనియెంచి, నిరంతరము వారిని భక్తితోఁగొల్చెడి పరమభాగవతోత్తముఁడవే. హాయనా! నేఁడు నాచేతులతోనే, యెట్టి యపరాధమును లేనియే నిన్ను వధియింపఁ జేయవలసి వచ్చెనా? ధర్మాంగదా! నిన్నుఁ గానియాడని వారెవరును లేరుకదా. ఇఁక జనకా యని ముద్దులొల్క పల్కులఁబల్కుచు దరిఁజేరి, యానుపులపై నెక్కెడువారెవ్వరు? ఇంతటితో నీకున్న నాకును ఋణము తీఱెనా?

(మోహినిం గాంచి) ఓసీ! పాపీ! నీముఖముం జూచిన మహాపాతకములంటునుగదా. నీవు నాపాలిటి బ్రహ్మరాక్షసివి కాని భార్యవు కావు. లేనున్న నాపుత్త్రుఁడు నీపుత్త్రుఁడు కాఁడా? సవతితల్లివైననిన్నుం దనతల్లికంటె నెక్కుడాదరముతోఁ గాంచుచుండుట లేదా? వాని పాలిటి మృత్యుదేవతవై యవతరించితివా? ఈ దారుణారణ్యంబుల నుండి ఘాతుకమృగముల భక్షింపవలసినదానవు కాని యిట్టియంతఃపురములఁ జేరి సుఖమందవలసినదానవు కావు. నీమూలమున నావంశమంతయు నేటితో నిర్మూలమందునుగదా. నాపుత్త్రుని మరణముఁ గాంచిన నేనును నాదేవియు నెట్లు మనియుండఁజాలుదుము. ఇఁక వానిభార్యమాట వేఱుగఁ జెప్పనేల?

హా! దైవమా! కలనైన నొరుల కపకార మొనరించి యెఱుంగనివాఁడనుకదా. అట్టినాకిట్టిపాట్లు నేల కల్పించితివో తెలియకుండెను. భక్తుల నెందఱిని కావలేదు, కష్టములఁ బెట్ట నేనేకన్పడితినా?

సీ. దేవాదిదేవ! నా దిక్కెవ్వరగుదురు
నీపాదములె నమ్మి నెగడుచుంటి
పరమేశ! భక్తుల పాలిటిదైవంబు
నీవె కాకిఁక లేరు నీరజాక్ష!
ఎవ్వేళ నిన్మది నినకులతిలకమా!
యని వేడుకొంటిని యతులభక్తి
కాచెదో లేకుండఁ గాంచుచునుందువో
దీనరక్షక! బ్రోవు దీనుఁడనుచు
గీ. ఎట్టిపాపంబు నెఱుఁగని యట్టిపుత్త్రుఁ
జేతులారంగ నేటిఁ జెల్లునయ్యొ
కావు కావు మంచును వేఁడఁ గరినిగాచి
రక్షణంబిచ్చి బ్రోవవే రాఘవేంద్ర!


ఇఁక నా దేవీయంతఃపురమును జేరెదను. ఈపాటికి నిఁకఁ గినుకనైనఁ గాంచరాదు. (అని పోవ బయలు వెడలును)

మో — రాజా! నాకేమియుఁ బ్రత్యుత్తర మీయక యేగుచుంటివి. నీపుత్రు నెచ్చోటనైన నదాచి చంపెదనను వేమో? నామాటనే వధించవలెనుసుమా.

(ఇరువురు నిష్క్రమింతురు.)

తెర పడును.





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.

పంచమాంకము.

సంధ్యావళీదేవి యంతఃపురము.

[సంధ్యావళి సఖులతోఁ గూర్చియుండును.]

సం—(చెలికత్తెనొకతెనుగాంచి) చెలీ! ఈనాఁ డేలకో నావామ నేత్రమదరుచున్నయది ఏమియపాయములు మూడనుండెనో కదా.

చె—దేవీ! కలనైన మీరలుకాని రాజేంద్రుఁడు కాని పరుల కెగ్గొనరింప నెంచనివారై యుండ మీకాపద లెట్లుదాపునఁ జేర నేర్చును?

సం—అట్లనఁ జెల్లదు. ఏమంటివేని యీజన్మమున సత్పుణ్యవ్రతముల సల్పుచున్నను మెంతగ భగవత్పాదారవింద సేవ జేసినను తొల్లి యొనర్చిన పాపపుణ్యఫలంబుల ననుభవింపక చెల్లునా? అందుచే నేఁడేమో యుపద్రవము సంభవిల్లనున్నదని భయవ్యాకుల హృదయ నగుచుంటిని.

చె—అమ్మా! ఇంతవరకట్టి యశుభసూచకంబు లెవ్వియును గన్పట్టుటలేదు. కాని మోహినీనామమునఁ బరఁగు నాముఱ్ఱెక్కఁడి రక్కసి యిందుఁజేరి రాజును దనవలను వైచికొని యొక్కయుక

నిజమైన సంతోషమును నీవలననే పొందుచుంటిని. రాజాధిరాజునకుఁ బట్టపుదేవినై లక్ష్మీ నలంకారంబుగ సేవకులచే నూడిగములఁ జేయించుకొనుచుంటిని బాచే నూడిగములఁ జేయించుకొనుచున్నాను.

సం — అందులకు నాకించుకయును విచారము గల్గుటలేదు. ఏలయన నా నాథునకు సంతసముగలుగునట్టి కార్యములను చేయుట నాకు ముఖ్యధర్మముకదా.

సీ. పతిసేవ ప్రధానము గాదె ? సతులకెల్ల
సతతంబు నాతని ? సంతసంబె
సకలసౌభాగ్యముల్ ? సకలభూతినిజాడ
సమకూరియుండెడినతి ? సగుణవలెఁ
పాపసంహతములు ? భక్తిప్రయోగమునంద
ఘనలాభ ఫలముఁ దాఁ ? కాళ్ళలందు
ముగసిపట్టెమున్ గస ? మనలు దండుట
కామ్యపుణ్యతీర్థంబు ? కాంతబ్రతుకు

గీ. వ్రతము లుపవాసనిష్ఠలు ? వలదువలదు
పతినిగొలువక యున్నను ? ఫలము సున్న
కాన నాతని యిష్టంబుఁ ? గనియు నేను
కూడదనకను జేసితిఁ ? గోర్కెలెల్ల

చె — నీవట్టి పతివ్రతాశిరోమణులకే యవియును ప్రాప్తించిన నిం కితరులమాటఁ జెప్పనేల ?

సం — ఇంతకును మోగుచున్నది యూరేగిని జరుగుచు. వెనుక మా రాజు మోహినియొద్దకుఁ బోయివచ్చెదను.

చె — ఎందులకు ?

సం — ఆమె రమ్మని యాజ్ఞాపించినది.

చె—అమ్మా! ఎట్టిచేటు [illegible] సంభవించెనో?

గీ. ఎంత [illegible] యుండిగొల్ల

సకల సౌభాగ్య [illegible] జనముమన్న

పట్టమహిషిని [illegible]

[illegible] నేను.

[ప్రవేశము దాసి.]

దా—అమ్మా! మహారాజు [illegible] చేంచుచున్నారు.

నం—రాజుగారే వచ్చుచున్నారా? [illegible]

[illegible]

చె—అమ్మా! మేము నవల వచ్చెదము.

నం—మంచిది.

(చెలికత్తెలు దాసీ నిష్క్రమించుదురు)

[ప్రవేశము:—[illegible] మహారాజు]

నం—(ఎదురేగి) నాథా! వందనము (అని పాదములపైబడి కొలుచును.)

దు—(లేవనెత్తి కౌగిలించుకొనును).

నం—([illegible]) ప్రాణేశ్వరా! [illegible] నాథా!

[illegible] విచారము నేడు, [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] నేను

[illegible]

[illegible]

[illegible]

దు—కాంతా! నీయందు [illegible] కలదా?

సం—అట్లైన నాతోడను ధర్మ్యకాలమున మరొకతఱుంబున నిట్లు వెయ్యను

రు—(విచారముతో) హా! జగదీశ్వరా! ఏమని చెప్పుదును? కష్టములు ఒకటి వెంబడినొకటిగఁ బుట్టుచున్నవి. మనకు నా ప్రాణములు గూడ పోవుటకుఁ బాఱుచున్నవి.

సం—పాపము శమించును గాక! (విచారముతో) నాథా! అట్టి దుఃఖములేమి సంభవించెను ?

రు—సీ. ఏనాఁడు మోహిని! నింటఁ జేర్చితో నాఁటి
నుండియుఁ గనుమాసి యుండెనయ్యొ
ఏవేళ నాయింతి నేఁబట్టి యుంటినో
యానాఁడె ధౌర్భాగ్య మమరె నాకు
ఏసమయంబున నింపుఁ గల్గదు మోహ
వారధి మునిఁగితో వనితఁ గూడ
నష్టాడే యుండమ నైయుండఁగాఁ జేసె
ప్రేమయుఁ జింతల నింతి నేఁడు
గీ. కటా! కటా! భద్రముంచఁగ గల్గునొక్కొ
మోహినీకామ మదినెంచి మోహవృష్టి
చింతలందంగఁ జేసియుఁ జెలఁగుచున్న
రక్కసి యనఁగఁ జెల్లును రమణి నిజము.

మంటనుగాంచి వృష్యమని యెంచి, యందుఁబడి మగ్గు పురుగు చందంబున, మోహాంధకారుండనై, యుచితానుచితము మఱచి, మోక్షము తెలియక యారక్కసి వరించి యనంతముగు నిక్కట్టు లందనున్న నర్థముండనైతిని. తొలుత నారంభమువేళ నేమియుఁ దోఁచకుండె త్వరకు తత్ఫలము ననుభవించెదవేమో గానగును.

సం—ఇప్పుడు దాఁపఁ గూడిన యుపద్రవము లేమి?

ర—ఏమని తెల్పువాఁడ. ఎట్టి యపరాధ మొనరించితిని, నిన్నుఁ గూడఁ జింత
ల నెట్లు ముంచ్చునగుదు?

సం—కష్టసమయములందే ధైర్యము విడువరాదు నాథా! మీ కిట్టి
గినైయుండ సాహసిక భాగము బొందువారలు కొందఱుండరు గదా? ధైర్యశాలురని ప్రసిద్ధిగాంచిన మీరలే యిట్లు చింతాంబు
ధిని మునుంగ, నింక సబలలము మేమెట్లు తాళినోపుదుము?
ఆపద లెల్ల వేళలఁ గాపురముండునా? పదునైదు దినములు
చీఁకటి, పదునైదు దినములు వెన్నెలయును గూడను వచ్చి
తీరా?

ర—తల్లీ! ఏనాఁడు నిను వీడి యొరక్కొని దరిఁజేరితినో, యానాఁడే
యిహలోకమంతయు శూన్యమై కన్పట్టెను. ఇంతదనుక నేకా
దశీవ్రతమును పూనినవాఁడను మఱోక్షణమల నొనర్చువాఁడఁగా.

సం—అయ్యో! ఇది యేటికోరిక. పుణ్యకార్యము లాచరింపఁ బూని,
కొల్లఁదగునే కాని, మానుమని బోధింపనేల? అందువలన నే
కాఁబోలును తామిట్లు చింతాక్రాంతులై యుంటిరి.

ర—అదియును గాదు.

సం—ఏమి? ఇంకను దేనికోరెదు?

ర—(తనలో) అయ్యో! ఎట్టినాకు నీమె కెట్లుగఁ జెప్పువాఁడ?
నాయీపలుకే కాని దుర్భాషలవిని మనమున నొచ్చగఁ గుందు
నోకదా. హా! పరమేశ్వరా! ఏల నన్నియుల జన్మింపఁ జేసితివి?
తలఁచినంతనే హృదయము వ్రక్కలగు నీమాట నానోటితో
నేరీతి నుడువఁగలను? ఏనెట్టి మహాపాతక మాచరించి యుంటి
నోకదా! కన్నపుత్రునిఁ జేతులార ఖండింపవలసిన పాతకుఁ
డనై, యింక నేరీతి నలువురిలోను తలయెత్తి తిరుగఁజాలుదును.
భక్తపరాధీనా! సీతకైన నాయందుఁ గరుణకలుగకుండెనా?

గీ. కన్నపుత్త్రుని మరణముఁ / గనులఁ గాంచి
యనుట కే యొప్పకుండెడి / మనసు నేఁడు
చేతులారంగఁ దనయునిఁ / జేర్ప విధిని
యెట్టులోర్చునో కద నాథ / యెఱుఁగఁ గావె.

సీ. నవమాసములు మోసి / యవనిఁ బుట్టఁగఁ జూచి
మితిలేని మక్కువ / మెలఁగుచుంటి
సద్గుణవంతుఁడు / సచ్చరిత్రుఁడును నై
యలరారుచుండెను / యధికభక్తి
తల్లిదండ్రుల పూజఁ / దగఁ జేసి నిరతము
దీవనలందుచుఁ / దేలుచుండె
శత్రువర్గము లైన / మిత్రవర్గములందు
పరఁ జేర్చి ప్రేమతోఁ / బరలుచుండె

గీ. అట్టి పుత్త్రుని మరణంబు / నక్కటకట
కనులఁ గాంచిన నేరీతిఁ / గదలకుండఁ
బ్రాణముల్ బాసిపోవంగఁ / జేటు కల్గఁ
బాపమేమియ్యెనో? యేరీతి / బ్రదుకఁగలము?

అయ్యా! తండ్రీ! అమ్మా! అమ్మా! యని నోరారఁ బిల్చుచు సంతసమును గొల్పువారింకెవ్వరు? లేక లేక నినుఁగని, యత్యాశతో వరలుచుండ, నేఁటికి నివ కారణముగ మృత్యువుపాలఁ బడుచుండఁ గనులఁ గాంచి కఠినహృదయులమై, యెట్లు చరింపఁ గలముర నాయనా! నాయీశోకము ఘోరము నెట్లు భరింపఁ జాలుదును?

సీ. కెంపులవంటి లేఁదరి / చేతి నాపైఁబేర
దూరాన ముద్దుగా / నవుగ నెవరు?
బడికి వేళయ్యెఁ బోయి / పదపడి నేర్చిన
విద్యలెల్లను విను / పించు నెవరు?

ముద్దుపల్కుల నింకెవ్వరో మోహ ముప్పొంగు చున్ను
చిరతరంబుఁ జిరఁజేరి నగడు నెవరు?
నగుమోముఁ జూపుచు నర్మిలి యమ్మరో
యనుచు నోరారగ నజుచు నెవరు?
గీ. అన్నిసుఖములు కడతేర నయ్యో నేఁడు
మెట్టులోర్తును బుత్రునిఁ బట్టిచంప
సుతునిగోల్పోయి చరియించు సుదతి యవనిఁ
దాళి యేరీతి బ్రతుకును ధరణిచింక.

(మోహిని నుద్దేశించి) ఓసీ! నాకుమారుఁడు నీ కెట్టిమ్రో నరించి యుండెను. కులనాశన మొనరింప నిచ్చోట కేఁగుదెంచితివా?

గీ. ఊడిగములఁ జేయుచునుగ నోర్పుకల్గి
దాసిపగిదిని జేసితిఁ దాల్మిలేక
నిందల నొనర్చి దూషింప నీచమునక
మగని మెప్పింపఁ గనుమూసి మసలుచుంటి.

ఇట్టిపాట్లెన్నియైనను, విచారమించుకయు లేక, సంతసమున నొనర్ప జాలితిని. కాని, యిదేటికోరిక. పాపపుణ్యంబుల రెంటికిని వివక్షతయే తెలియఁజాలని బుడుతఁడు, ఆతని మరణింపఁ జేయుట కెట్లుమనస్సు తా ఘను? నీవును మగువవె కావా? కనికరము లేదా? నీవతిభక్తి నిష్ఠలతో నావనమునఁ బూజలొనర్చియుంటివని వినియుంటిని. ఆపూజలన్నియు, నిట్లు నపరాధుల నోటవైచుటకా?

హా! కుమారా! నేటితో మనకు సంబంధము తీరిపోయెనా? పుత్రా! ఇంటికి వేళకు రాకున్నంతనే, లొట్టుపాటొందుచుండు మామను నిరతము విడువకుండ నీతోటుపాటున కెట్లునైతుమురా తండ్రీ!

[ప్రవేశము — మోహిని.]

మో—(తనలో) అయ్యో! ఏదియున్నను దుఃఖాంబుధిని మునింగి దరిం గానకున్నవారలు. ఏ నెట్టి కఠినాత్మురాలనై యునవ రాఘులగు వీరలం బడరాని పాట్లనుభవింపం జేయవలసివచ్చెను? ఈ మాత్రమైనను జయము చేకూరుననియెడి యాస లేకున్నది. అయినను ధాతాజ్ఞ ననుసరింపక తీఱదుకదా. ఒకవేళం గుమారునిగూడం జంపసిద్ధపడిన నా యూహనులన్నియు వ్యర్థమేకదా.

గీ. దేవిచే నూడిగములను । భావ్యముగనుం
దలంచి చేయించె నీరాజు । తలంచునో కా
పుత్రు మడియింపం గాకను । భూరియశము
పోవ, లేదనునో చూతుం । బుద్ధ్యమేగ.

ఇంతవఱ నీతఁడు ధైర్యమూని నానుశూలముం జేకొ సిద్ధమైన శాశ్వత కీర్తికాని బడయుట నిక్కము. ఒకవేళ నిప్పుడీ దేవి నాయుడం జేరి దుఃఖించిన నెట్లు కాఠిన్యమూనంగలఁడు? అయిన నేమిజరుగునో చూచెద నుగాక. (ప్రకాశముగా) రాజా! ఇంకం జేసినంత మాత్రమున నీవొనర్చిన శపథ మీరకపోవుననియే యోచితివా? కొమరుని వధింప నిష్టమే లేకున్నం దొలుత నే వర మీయ లేదని నుడువుము.

(రాజేమియుం బలుకక యూరకుండును)

చం—(మోహిని పాదాబ్జములకుం బోయి) అమ్మా! పుత్రభిక్ష వెట్టుము. నన్ను సేవ చేయుమన్నం జేసియుండలేదా? ఎందులకైన నొడంబడి వర్తించు మాయెడ నింత కాఠిన్యమేల జనించెను? తల్లీ! మా తప్పుల మన్నించి కావుము.

మో—ఊడిగములం జేసితినని యొత్తి పొడుచుచుంటివా? చేయవలసి వచ్చినవేళం జేయక తప్పునా?

సం—అమ్మా! [illegible]

సీ. [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

గీ. [illegible]

[illegible]

[illegible]

[illegible]

(అని [illegible])

[illegible]—[illegible]

[illegible]

సం—అమ్మా! [illegible]?

[illegible]—[illegible]

సం—[illegible] తల్లీ!

[illegible]—[illegible]

సం—[illegible]! [illegible]? [illegible]

[illegible]

[illegible]—[illegible]

[illegible]

[illegible]

[illegible] ఇప్పుడే వేఁటగ [illegible] నా కొడుకుఁ దీస్కొ
[illegible]
[illegible]
[illegible] నిన్ను ననేల ? రాజ
[illegible] ఏమైన
[illegible] నిప్పు యుండ లేదని
[illegible]

సం—హా! పరమేశ్వరా! నీకును శత్రువులైతిమా? భక్తపరాధీనా!
భక్తులఁ గాచుటయే నీకుఁ గర్తవ్యము కాదా ? దీనశరణ్యా!
దీనుల రక్షింపఁ జాలవా? లేక లేక [illegible]
చేసి, [illegible] భగవత్కృపను గని
[illegible] ? హా!
మృత్యుదేవతా! [illegible]
[illegible]
[illegible] (దుఃఖించుచుండును).

[illegible]

భ—[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

(దుర్మాంగదుఁడు చేయియుఁ బ్రత్యుత్తరమీయక విచారించుచుండును.)

సం — (కుమారుని జేరఁదీసి) హా! కుమారా! నేఁటితో మనకు ఋణము సెల్లెఁగా?

సీ. చిన్నికుమార నిన్ను చేతులారఁగను
 ...దయమీఱ ప్రేమమీఱ
నాముద్దుకనయ నిన్ను నయముగాఁ జేర్చుకు
 ముద్దుముచ్చటలాడి మురియుచుంటి
నాగోము పంట నీవని నాకుమారుఁడవయ్య
 పంచప్రాణములందుఁ బరఁగుచుంటి
తనయుఁడ రత్నంబ వరఁజేరఁబిల్చియు
 నాహారమిడుచుంటి నధికప్రేమ
గీ. అటుయు నీవె నేఁడిగ నెనరిఁజూపు
 వేఱ్ఱు నన్నిఁక ముద్దాడి వెలయుచుండు
 ప్రేమనన్నేఁడు జాయుఁగ బిల్చువయ్య
 ప్రాప్తినైతిని కటకటా పాయసుతుని.

ధ — తల్లీ! ఏమి? నన్ను నీకందగు కార్యము లేమి సంభవించెను. జననీ! నిన్నువదలి యొక్కనిముసమైన మనియుండఁగలనా? కాన బ్రతికియున్నంతవఱకుఁ బాయనని సుమ్మాతని నమ్ముము.

సం — అక్కటా! ఏమి యిది గ్రహింపఁజాలని యీపాప న్నా నానీబుగఁ జేసె యీయాపదను నిలువనోపుదము.

ధ — (సంతోషించి తే) సంతోషింపవలెన్నా! నాజననీజనకులు విచారసాగరంబున మునింగి ప్రత్యుత్తరమీయలేకుంటిరి. మీరైన వెలిసిన కారణంబున చెప్పి పుత్రుని గన్గొనుము.

మా — యమునగారా! నీవన్నదే యిదొక్కటి ఒక సేవనని వెలిసి వచ్చితిని. నీవనితల్లి కోరరాని కోర్కె నాకొసఁగెను.

ధ—ఏమది?

మం—ఏలిక, నీవు దశమిదినమున నగుటచే నేకాదశీవ్రతదీక్ష నెలకొల్పఁజాలవైతివని, యీ రాజ్యము నీ సవతితల్లికొసఁగ నుడివెనట.

ధ—ఆ మాటలఁ బల్కెనా?

మం—అవును, పలికెనఁట.

ధ—అయ్యో! కారణమేమి? ఇదియా నా జనని జనకుల విచార కారణము?

మం—అది కాదు.

ధ—ఇంకను ఏమి?

మం—ఆపట్టు వీడుమని యెన్నియో రీతుల బ్రతిమాల—

ధ—ఏమి జరిగినది?

మం—ఆపట్టును వీడి, మీ శిరమును ఖండించి యీయవలెనని కోరెనట.

ధ—(సంతసముతో) ఇంతమాత్రమునకే మీరు చింతిలనేల? (జనకుని కడకేగి) నాయనా! అన్నియుఁ దెలిసిన మీరలే యిట్లు భిన్నాభిప్రాయములచేఁ గుందుచుండ నేమనువాఁడ? ఈ లోకమే యశాశ్వతము కాదా? మృత్యువు సమకూరిన వేళ నాపు నేరికి వశమగును? ఆ బ్రహ్మవ్రాతను ద్రోయ మానవమాత్రులమగుట? పుట్టిన ప్రతిజీవియు నేఁడో రేపో గిట్టుట సహజమే కదా. మీకు బుద్ధిఁ జెప్ప నేనెంతవాఁడను? సర్వసంపదలు నాశనమైన నగుఁగాక. తుదకు జీవముతో పోవుకాలము ప్రాప్తించినఁ బ్రాప్తించుఁగాక. సత్యమును మాత్రము వీడరాదు. అదియే భక్తిముక్తి ప్రదాయకము. నిరతము కాపాడునది యదియే; అన్నియు నశాశ్వతములగును గాని, దీనివలన నిహమందుఁ గీర్తియుఁ బరమందు ముక్తియుఁ జేకూరును.

ధైర్యమును వీడకుండు. ఏకాదశీవ్రతమును మానకుండు. సత్యవాగ్దీక్షను మఱువకుండుం. నీవాడు కానికార్య మాచరించుట లేదు. ఇంతవలన సమయము ప్రాప్తించినను నాతన్వి కోరికను దీర్పుఁడు. సంసిద్ధుండనై యుంటిని. ఒక్కవేటున నా శిరమును ఖండించి ఖ్యాతి వహింపుఁడు.

ఋ—ఓ పంచభూతములారా! భూమ్యాకాశంబులారా! సకలదేవతలారా!

సీ. మోహవారధి మునిఁగి । మోహినిం ద్రాసాక
శపథమొనర్చితిఁ । సతిని విడిచి
మున్నభాగ్యుని గూర్చి । మఱచి రాజ్యముకూడఁ
జూడనైతిని యింత । చుల్కనయ్యె
పట్టపుదేవిచేఁ । బడఁతికి నూడిగ
ములను జేయించితి । మూర్ఖుఁడనయి
అతివ పిలువఁగ లేక । యంతఃపురముఁ బాసి
చరియింపనైతిని । చపలబుద్ధి

గీ. తుదకు నిటులయ్యె బ్రతుకెంతొ । దుఃఖమయ్యె
వ్రతముఁ జాలింప నలెనంచు । వనితకోరె
సమ్మతింపక వేఁడఁగ । స్వాంతమందు
మాష్యమనకను కోరెను । గన్నించు సుతుని.

అయినను,

గీ. సత్యవాగ్దీక్ష నెఱపంగ । సాహసించి
కన్నపుత్త్రుని వధియించి । కాంతకోర్కెఁ
దీర్పనెంచితి నిప్పుడే । దివిని జేర్చి
కావుఁడీ బాలు నిత్యము । గరుణఁబూని.

(విచారమును విడి) ఆహా! ఏమినాభాగ్యము. ఇట్టి ధీరచరితుఁడగు పుత్రుని గని యుండఁగా మోహకమేమి? తనయా! చింతలన్నియు నణఁగె ను, సంసిద్ధుఁడవుగమ్ము. (అని ఖడ్గమును జేఁబూని) సేవకా!

సే—మహాత్మా! ఏమియాజ్ఞ?

మ—నీ వేగ, మోహిని నిటకుఁ దోడ్కొనిరమ్ము.

మం—(తనలో) ఏమి? వీరిసాహసములు! ఇట్టి మహాత్ము లెందైన నుందురా? వీరిఁ గనులఁ గాంచుచు, నిత్యము సేవించుటచే, నెంతయు ధన్యుఁడనైతిని.

[ప్రవేశము:—ధర్మాంగదుని భార్య చంద్రరేఖ]

చం—(దుఃఖముతో నాథుని పాదములపైఁబడి,) నాథా! నన్నెవ్వరి పాలొనర్చి పోవనెంచితి? ప్రాణేశ్వరా! మిమ్మువిడి యొక్క క్షణకాలమైన మనియుండఁజాలుదునా? ఆ మోహిని మీపా లిటి రాక్షసి యయ్యెనా? అయ్యో! నాకింకేమి తెరువు? ప్రాణనాథుని బాసి యెట్లుజీవింపఁగలను?

సీ. నాథ నాతను వింక । నహుపంగ శక్యమే
బాసిపోవఁగ నెట్లు । పాడియయ్యె?
ప్రాణేశ పరులకు । బాధలఁ గలిగింపఁ
గలవాని నొంచవే । కరుణాహృదయ
పరచింత నెపుఁడాల్చి । పాపంగఁ జూచియు
నిరుపమాలఁ బెంచుచున్న । నుపకృతి
పేదసాదలఁగరుఁ । బ్రీతిఁ జేర్చుచు
బోషింపఁ జూతువే । పుణ్యచరిత

గీ. అట్టి నీకిట్టి యిక్కట్లు । పట్టె నేఁడు
కారణం బేమొకో నాథ । కాంతుఁ బాసి

యెట్టులోర్వంగ వశమౌను । నిల వసింప
నెంటనంటెద మిముఁగూడి । నెపుడు నేను.

ధ—ప్రాణేశ్వరీ! ఇవేటి పల్కులు.

గీ॰ ఒకరుచేసిన పాపంబు । నొకరు బొందఁ
గట్టినుడువంగఁ జాలునే । కాంత నాకు
దివికి బోవంగ సమయము । దేవదేవు
నాజ్ఞ దాఁటంగ వశమౌనె । యతివ మనకు?

ఈ మాయాప్రపంచంబున నున్నంతకాలమే మనకు సంబంధముకాని, యిచ్చోటను బాసిన నెవరికి వారే యనుమాట వినియుండలేదా? ఇదియునుగాక, జనకుని యాజ్ఞానుసారముగ వర్తించి యాతని కట్టి యపవాదులను మాఁడకుండఁ జేయుట నాకుఁ గర్తవ్యము. ఈరూపమున మృత్యుదేవత నాదరిఁ జేరనున్నది. ప్రతివియును, తొల్లితాను నర్చిన కర్మానుఫల మనుభవించునందాక, యీప్రపంచమున వర్తించుచు, మోహాంధకార నిమగ్నమై, యాచరింపరాని దుష్కార్యముల నాచరించుచుఁ బలుకరాని యసత్యములఁ బల్కుచు వర్తించి, తుదకుఁ బోవువేళ నొక తృణమైన వెంటఁ గొనిపోవఁజాలక యేగును. ఇదియే మాయ. సర్వము దనవశమే యనియు, తానుండే నిత్యమనియు నెంచి వర్తింపకున్న నింకీ ప్రపంచక వ్యాపారములు జరుగుట కలవమనా? ఎన్నిప్రాణులు లెక్కకు మిక్కుటంబై యిందు జనించుట లేదు. వాటిలో నెన్ని గిట్టుట లేదు. పుట్టుటయు, గిట్టుటయు సహజమే కదా. అట్టివేళ నింకొకరికై యొకరు చింతిల నేమి ప్రయోజనము? కాన, నీవింక ధైర్యమును బూని నిత్యమా సర్వేశ్వరుని చింతనే మదిఁదాల్చి వర్తించుచుండుము. అదియే యిహపరలోకముల కంటికిని యాధారభూతమగును.

చం—అయ్యో! ప్రాణేశ్వరా! ఇవేఁకడినీతులు? ప్రాణనాథుఁడు

లేనిపాతకమైన నేరీతిఁ జరించుచున్నాను? ఇంకెవరిదిక్కు? మహాత్మా! మిమ్ములఁ జంపుటఁ బూనుట కామెకు మీరొనర్చిన యుపకార మేమి? అగును. దుష్టప్రవర్తకుల కవన్నియును గావలయునా? తమ పనియే తాము చూచుకొను నేరుపురు కాని, యితర చింతలు వారికేల?

ధ—సఖీ! ఈరీతి నాతల్లిని నిందలఁ జేయుట తగునా? ఆమె దోష మిందేమికలదు?

చం—నాథా! మీకు తల్లియా! తల్లియా! తల్లి కాదు. నోటి వైబడికొన నిచ్చోటఁ జేరిన పిశాచము.

ధ—(తనలో) ఈవనిత కీవార్త నెవ్వరెఱింగించిరో గదా! ఈమె మాతృ మానుషజాతి సహింపరాని కష్టములు ఎన్నిరీతుల బాధించినను విసుకున్నయది. (ప్రకాశముగా) ఎవ్వరన్నారు? ప్రాణేశ్వరీ! విచారింపఁదగు సమయముగాదు. ఇంకనున్నంత కాలమే యొకరి కొకరు బంధువులుగాని, పరలోకమునఁ గూడ నట్లగుదురు? భగవదాజ్ఞను మీఱెడువారుందురా? కాన, విచారముడుగుము.

[ప్రవేశ మొక దాసి]

ధ—ఈకాంత నవలకు దోడ్కొని పొమ్ము.

చం—హా! నాథా! ఇదియే మనచూపులకుఁ గడసారియా? అబల నై బొమ్మని యాజ్ఞాపించుటకు నేనొనర్చిన మహాపాతకమేమి? (అని దుఃఖాక్రాంతయై దాసి కొనిపోవును)

[ప్రవేశము:—మోహిని]

మో—(మోహినీ కాళ్ళపైఁబడి) దేవా! పుత్రభిక్ష పెట్టుము. నన్ను సేవ సేయమన్నఁ జేయుతేదా? ఎందఱైన నూఱంబడి వర్తించుచునా

తొడక నిక్కముగా శస్త్రమేల జంపవు. తల్లీ! మాతాపితలు మన్నించి కాపుదురు.

మో — రాజా! ఏమిది? నిన్ను వదలి, యీపాపము నాకు నప్పగించితివా?

రు — ఇంక దానిని వేదకుము. అన్నియును నను బాసికొంటిని. కుమారుని సుతుని వధించి, వ్రతము చెల్లించుకొంటి, నిక నా సత్యమును నాని నమ్మన రింపుదము. సైర్యముగాకుము. (కుమారుని గాంచి) పుత్రకా! యిటువచ్చి నిలుపుము. తన వేల?

ధ — (భక్తితో దైవమును ప్రార్థించుచు నిలుచుండును.)

సీ. శరణు వైకుంఠపురవాస । సేవకులకు
చేరదీయుదువు భక్తి । చిత్తచోర
తండ్రి భ్రాతృక భంగింబు । తెగులకుండగ
గావు మీశ్వర దేవేశ । కరుణాహృదయ.

(అని కన్నులు మూసి సిద్ధపడును)

రు — (ఖడ్గమును బైకెత్తి)

గీ. ఏను నిరతము సత్యంబు । నంటియున్న
పదవి భక్తిని నుతింపక । వదలకున్న
నీరజాక్షుని పదసేవ । మీఱకున్న
నొక్కవేటున నీతల । వ్రక్కలగును.

[బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ప్రత్యక్షమగుదురు.]

[నారదుడు వచ్చును]

వి — రాజా! రాజా! ఆగుమాగుము. (అని చేతఁబట్టుకొని) నీ భక్తి కెంతయు మెచ్చితిమి. ఈ నారదుని సంశయంబునుదీర్చ, నీ బ్రహ్మ మోహినిని సృష్టించఁ జేసి నీకట్టి యుపాయము ప్రార్థింపఁ జేసెను. నీ ఖ్యాతి యెల్ల వేళలం బ్రకాశించును గాక.

రు—ఆహా! నేనెంత ధన్యుండనైతిని. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల గను
గొంటిని మహాభాగ్యము లభించెను.

సీ. జీవుల సృష్టించి ♪ పొలుగుచున్నట్టి
ధాతను గాంచియుఁ ♪ దరలనయ్యె
గాంచితిని జీవులఁ ♪ గనికరమ్మునఁ బెంచు
నా మహా విష్ణుని ♪ నరయనయ్యె
బ్రతికియుండు కాలమునందె ♪ ప్రార్థనల్ గైకొని
విషము మ్రింగినయట్టి ♪ వేల్పునింకఁ
గాంచెడు భాగ్యంబు ♪ కలిగెనే నేనెట్టి
పుణ్యంబుఁ జేసితో ♪ పూర్వమందుఁ

గీ. గనుల పండువు నాగను ♪ గనికరమున
ననతరించిరి నీరలీ ♪ యవని నేఁడు
ఏమి భాగ్యంబు నిద్దియో ♪ సింతిపలనఁ
గాంచఁగల్గితి నందఱఁ ♪ గడకు నేను.

గీ. తెలియదయో యెంత నాపాలి ♪ వేల్పులయ్య
మాయఁబుచ్చక ప్రీతి ♪ మాకు నయ్యె
గాక, నిందఱి నొకమాఱె ♪ గనులఁగాంచ
నట్లు చేసినాఁడ దలపంగ ♪ నేనె యౌని.

(అని అందఱకు నమస్కరించును).

వి—రాజా! నీభక్తికి మెచ్చినారము. కొలఁది కాల మీభూమి సకలభోగం
బులఁ దులదూగుచుఁ గడకు విష్ణులోకమును జేరఁగల్గుదువు.
నీకు వలయు కోర్కెలు కోరుము. (అని వరములనీయ సిద్ధమగును)

రు—మహాత్మా! నాకేమియుఁ గోర్కెలు లేవు. అయిన నిట్లగుఁ గాక.

ప్రజలు సుఖములు నెప్పుడుఁ బడయుఁగాత
దైవభక్తిఁ దా సిరులను బరఁగుఁ గాక
ధరణి పాలించు నృపతియు ధర్మబుద్ధి
నేలుఁగావుత పరమేశ! యిమ్ము నెనరు.

బ్ర, వి, మ.—తథాస్తు. తథాస్తు. తథాస్తు.


(అని నిష్క్రమింతురు.)

మో.—రాజా! నాతప్పుల మన్నింపుము.

రు.—(చేరఁదీసి) నీయందేమియు లోపములేదు.

(మంగళ హారతి పాడుచుండ తెర పడును.)






శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.


మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.



షష్ఠాంకము.



రాజాంతఃపురము.

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు, మోహిని]

మో.—నాథా! నాతప్పుల నిప్పుడైన సైరించి, కోర్కెఁదీర్చి సదఁదాల్చుకుందురుగాకయని కోరుచుంటిని.

రు.—ప్రాణేశ్వరీ! ఇంతవఱకు నీమాయలనన్నిటిని గ్రహింపనేరని వాఁడనగుటచే, నీచర్యలన్నియు సత్యములయే యనుకొని, మోహచిత్తుఁడనై, యట్లపనిందల పాలొనర్చితిని. సైరింపుము. నిన్నపవాదముల పాలుచేయుటయేగాక, నే నత్యంతదుఃఖమును బొందియుండలేదా? దేవతలమాయఁ దెలిసికొన నెవరికి సాధ్యమగును? ఏదియెట్టులున్నను నీమూలమున నాబ్రహ్మ, విష్ణు, మహేశ్వరులఁ గనులఁగాంచి సంతసంబునొందు మహాభాగ్యమునఁగాంచెను.

మో.—అందు నాదగు సాధ్యమేమికలదు? అదియుం దా మొనర్చిన పుణ్యకార్యములయొక్క ఫలితమే. తమకు భార్యనైనందుల

కేనును ధన్యురాలనైతిని. ప్రాణేశ్వరా! రుక్మాంగదునివంటి ధైర్యశాలి నింకొకనిఁ జూడ నసాధ్యముకదా. మీరెల్లరుఁ జింతాంబుధిని మునిఁగియున్నను, యింతయు వెఱువక, పితృవాక్యపరిపాలనకై ప్రాణముల నీను సంసిద్ధు డయ్యెనుగదా. చిఱుత ప్రాయపువాఁడైనను యెంతటి ధీశాలియో చూచితిరా!

రు—అందువలననే సదయహృదయులగు పుత్రులను గనిన తల్లిదండ్రుల కెట్టిచింతలును లేక, తుదకుఁ బుణ్యలోకంబులఁ బొందఁ జాలుదురుకదా. కాని, కామాంధులెల్ల నిడుములఁ బొందుట సత్యము సుమా!

మో—(దరహాసిత వదనమున) తాము సంసారులఁ జేరినవారే కదా!

రు—అనుభవశాలినగుటవలననే యింతగ నుడువుచుంటిని.

మో—తుట్టతుద కామమోహపారధిని మునుంగుటవలననేకదా యిడుములనన్నిటిని గడచి, సత్యవాక్పరిపాలకులని వన్నెకెక్కు భాగ్యము లభించినది.

రు—కీర్తికైనను, యపకీర్తికైనను గారణభూతురాలు వనితయే కదా

మో—పేరునకు మాత్రము వనితలుకాని, చేయువారు పురుషులే.

రు—తప్పె! మఱచితిని. ఇప్పుడేను సభామంటపమున కేగి రాజకార్యములఁ జూడవలెను. మంత్రులు మొదలగు నుద్యోగులందఱు నాకై వేచియుందురు. పోయివచ్చెదను.

మో—చిత్తము. తమ కెదుటాడి వర్తించు కాలము సమీపించినది. ఇంతటి నుండి మీయిష్టానుసారమే వర్తించెదను.

(రుక్మాంగదుండు నిష్క్రమించును.)

మో—ఆహా! ఈరాజేంద్రుం డెన్నిరీతుల నిక్కట్టులఁ గూర్చి బాధించినను మానవుఁడగుటచేఁ గొంచెము నిందుక విచారించెనే కాని, యే వెఱపును లేక యేకాదశీ వ్రతమును వీడకున్న సందుల

కోడంబడక, పుత్త్రుని బ్రాణములఁగూడ నీయ సిద్ధపడెను ఆధూర్త నేనిందులఁ దప్పక జయమునుఁ గాంచెదనని, నన్ను నన్నికార్యార్థము స్వీకరింపఁజేసెను. తుదకన్నియు వ్యర్థమై యపజయమునే పాత్ర మయ్యెను. ఛీ! పరాభవముం జెందిన నితఁడేకదా. ఎట్టియాపదలైనఁ బూర్వజన్మార్జితంబగు కర్మఫలమును కుడుచుచుండెనే కాని సత్యవాక్యమును విడువఁడయ్యెను గదా. ఇఁక నాపతివ్రతా శిరోమణియగు సంధ్యావళీదేవిమాట వేఱుగఁజెప్పనేల? నాథుని కోరికఁదప్ప నెంచుటయే సతులకు ధర్మమని యెంచి, రాజాధి రాజునకుఁ దాను నొకపత్నియయ్యు, నీచమనియెంచక, నాకు నూడిగములఁ జేయ సిద్ధమయ్యెను. అతివలకింతకన్న నెక్కుడు భాగ్యమేమి కావలెను. పతియే సర్వసంపదలని యెంచునట్టి నాతిశిరోమణులకెందైనఁ గొఱంతలుండునా?

(నిష్క్రమించును.)

సభామంటపము.

[మంత్రి మొదలగు నుద్యోగులుండఁ బ్రవేశము రుక్మాంగదుఁడు]

రు.—సచివవరేణ్యా! ఇంతదనుక రాచకార్యములెల్ల సక్రమముగా నుంచి, యప్రమత్తుఁడనై యుంటిని. ఇప్పుడు చేయవలసిన పను లెవ్వియో చెప్పుము.

మం.—ఆర్యా! తామిందుఁ జూచుకున్నట్టి కొఱంతలు లేకుండ, శక్తి కొలఁదిని నడపుచున్నాఁడ.

రు.—మంత్రివర్యా! నామనసు నొకకోరిక గలదు. దానినిగూర్చి నీతోనాలోచింప నెంచితిని.

మం.—ఆజ్ఞకు బద్ధుఁడను కాని, తమకన్న నెక్కుడుగ నెఱుఁగుదునా? నాయందట్టి వాత్సల్యముండుటచే నింతఘనముగఁ జూచుచున్నారు.

రు—గుణములనుబట్టి యోగ్యుఁడైనఁ బట్టాభిషేకము తప్పదు.

మం—తనయుని గుణముల యోగ్యతయేమి?

రు—తెల్పెదను వినుము:

గీ. [illegible]
వినయ ఘనుఁడైన నాకని యనఁగఁ బుడమ
మహాసత్వశక్తుఁడని యింక మనసు పొంగె
నిదియె నాకోర్కి యిపుడయ్యె నెంచిచూడ.

ఎన్ని వాక్ప్రపంచము సేసిన గాలము వ్యయపఱచినను నిరర్థకమే కదా? ఇది యటుగాక, సచ్చరిత్రుఁడును, ధీశాలియు, రాజ్యభారము వహింప సమర్థుఁడు నగు పుత్రుఁ డుండెను గదా.

మం—రాజా! మీకు తెలియని ధర్మములుగలవా? అయినను నింకను గొంతకాలము ధర్మానువర్తనులరై,

గీ. పాలనంబునఁ గీర్తిని బడయఁగను నోర్పు
పెరుగఁ జరియింపవచ్చును వెనుక నటుపై
నీదుశక్త్యంశె మాకును విభుఁడ మీరు
తనివితీఱఁగ మీసేవఁ దనరుచుండ.

ఆ ధర్మాంగదుఁడైనను రాజ్యార్హుఁడే.

రు—ఇప్పుడే యాతని రాజుగఁ జేసి, కొంతకాలము కనులారఁగాంచి సంతసించి, పిమ్మట నేపోయెదను.

మం—చిత్తము.

రు—ఒకమారు ఆతనిఁ గూడఁ బిలువనంపుము.

మం—మంచిది. సేవకా!

[ప్రవేశ మొక సేవకుఁడు]

సే—దేవా! ఏమి సెలవు?

మం—[illegible] ధర్మవ్యాధుని రాజగారియాజ్ఞను దెలి
[illegible]

సే—చిత్తము. (అని నిష్క్రమించును)

ధ—ఆహా! యీసాహస మేమనవచ్చును?

సీ. గడిచె యింతటితోనె కష్టము విడువుమీఁక
నాకేటి దైన్యమో యేమన వశమె
పరిపరి రీతుల నంతటఁ గొంపును
నుపకృత్తి పాపముల నోర్వఁజాలు
మాఱఁడే యింటిపనిటు భాగ్యంబు కాదంచు
వచ్చియుంపఁ డాయెగా భారమనియు
మదిఁదాల్చి వెతలను మాఱుపల్కును తాను
తల్లి నోర్పున గని దలఁచె కాని
గీ. అదియె మానవమాత్రుఁ గన నశ్యమందు
నదియె నాభాగ్య మిమ్మెడ నిట్టిసుతుని
గాంచనయ్యెను ముదమార కమలనేత్రు
కరుణఁగల్గిన సుఫలము గల్గు గాదె.

మం—మహాత్మా! యిత్తఱి మెట్టిది వేఱుఁ జెప్పఁగలదె మొలచునా? తలిదండ్రుల గుణములు ననుసరించియే వారి సంతానములును వర్తించుచుందురు. ధర్మవ్యాధునకు, శ్రీరాముఁడగు తమకుఁ బుట్టినట్టి యీకుమారుడు వేఱొకరీతి నెట్లు వర్తించును? మిమ్ముల ననుసరించుటయే మాతలిదండ్రుల నడవడికయును ప్రసిద్ధమై యుండును.

[ప్రవేశము:—ధర్మవ్యాధుఁడు.]

ధ—జనకా! నమస్కారము.

కౌ—ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు. కుమారా! రమ్ము కూర్చుండుము.

ధ—(ఉచితాసనాసీనుఁడై) ఆర్యా! నన్నింత త్వరితముగఁ బిలువఁ బంపిన కారణమేమి?

రు—త్వరితకార్యము చెప్పవలయును లేవు.

ధ—అదెంతటిది కలుగవలసినది ?

రు—వినవయ్యా !

గీ. ఇంతవఱకును రాజ్యమై యేలుచును నడపి
కన్నపుత్రుఁడవైతివి కాన నిపుడు
పాలనంబును నీకిత్తు బాగుగ నిఁక
మానివృత్తిని పుత్రికా మనసునత్తు.

అందుచే, నిఁక నిన్ను రాజ్యమున కధిపతిఁగ నొనర్చి, కొంతకాలము దేవులఁ గాంచి, సంతసించుచుఁ గడకు తపమాచరింప బుద్ధిపొడమెను. ఇందునకేమియు నాక్షేపణములఁ జెప్పక నా కోరికను దీర్పుము.

ధ—తండ్రీ! ఇంత త్వరితమేల?

గీ. పాలకుఁడవైనఁ బొంగుచు వలసె జనక
భోగమును గాంచి రాజ్యంబు బాలుఁ డనక
చెప్పి తలఁచితో చెప్పఁగ నింతు నన్ను
శక్తిహీనుఁ నాకుఁ గాలగ సత్యదిత్తి.

రు—నాయనా! అట్లుకాదు. ఎన్నికాల మీరాజ్యభోగంబు లనుభవించుచున్నాను. మోహవశుఁడనై, ఎన్నఁడును ... తైన మాదనునా? ప్రాణిజీవితముఁ బుట్టుటయు, గిట్టుటయు సహజమగు వేళఁ గొంతకాలమిందు సకలభోగములు ననుభవించి పిదప నైనను జేసిన పాపములను దహింపఁజేసి ముక్తిమార్గమగు భగవత్పాదారవిందసేవ చేయవలెను గదా? కావున నన్ని జన్మములొందినను సార్థకమే కదా. కాన, నా యాపేక్షితార్థములు నెఱవేర్పుము.

ధ—సర్వమెఱింగిన తామే యిట్లాజ్ఞాపించిన నే నేమను వాఁడ? నాయభిప్రాయమును వెల్లడించితిని. పిమ్మట మీచిత్తము.

రు—ఇందుల కీవాఁడంబడక తప్పదు. (మంత్రినిగాంచి) సచివోత్తమా! శాస్త్రజ్ఞుం బిలువనంపి, సుముహూర్త మేర్పాటు చేయించి, యివ్వార్త నెల్లరకుఁ దెలియునట్టులఁ జాటఁబనుపుము.

మం—చిత్తము. (అందఱు నిష్క్రమింతురు.)

(తెర పడును.)

సంధ్యావళీదేవి యంతఃపురము.

[ప్రవేశము:—చెలికత్తెలతో సంధ్యావళి]

సం—చెలులారా! ఈనాఁడు నానాథుఁ డిం దేతెంచెదనని యింతకు మున్నే కబురు నంపియుండెను. ఇంకను రాకుండుటకుఁ గతం బేమియొ?

చె—అమ్మా! ఈదినమునఁ గ్రొత్తయేమి? ఆమోహినీదేవి సెలవియ్యవలదా?

సం—మన పట్టామెను నిందింపరాదు. ఇంతవఱకును, యామె యాచరించిన పనులన్నియు, నాథాజ్ఞచే నొనర్చియున్నట్లు వినియుండియు, నిందింపఁదగునా?

చె—కాకున్న, రాచకార్య పర్యాలోచనాపరులై యుండిరి, నించుక తడ వైనదేమో?

సం—అయినఁ గానచ్చును. అయినను వారి యాజ్ఞానుసారము వేము వేచి యుండవలెనుగదా. (ఏమియో వినునట్లు లభినయించి) అదేమి? ఏదియో చాటింపువలెనున్నది.

చె—ఇంకేమున్నది. రేపు దశమికదా. ఏకాదశీవ్రతము నాచరింపవలెనని తెలియఁజేయుటయే యైయుండును.

నం—ఇది యొక చేసెనో యనుకొనెదను.

చె—ఏమి చేయుచున్నది ?

నం—సరిగ వినకున్నట్లు చేయుచూ ఏమనుచున్నది?

[అంతఃపురము ఎదుట తోట దారి]

నం—(బాలికను గాంచి) ఏమే యింత గ్లానియా ?

బా—(ఆనందమున నాట్యమాడుచు, సంతసముతో)

చాటింపు—చాటింపు—విన—వినలేదా?

నం—ఆనందమునకు దీన్నికారణ మేమియో సెలవిమ్ము.

బా—చాటింపును వినలేదా ?

నం—ఏమది ?

బా—యువరాజుగారిని, రాజ్యాభిషిక్తునిగా చేసెదరట.

నం—(ఆనందముతో) ఏమి ? ధర్మాంగదుడు పట్టాభిషిక్తుడా ?, ఎప్పుడు ?

బా—ఎప్పుడో యెరుగనేల ? రేపే.

నం—(బాలికతో) చెలీ! ఏమి నా భాగ్యము. కన్న పుత్రుని సింహాసనారూఢుండై యుండగ గనులారంగాంచు భాగ్యము లభించెను. ఇంతకన్న నేమి కావలయును. (బాలికను గాంచి) ఈశుభవార్తను చెప్పినందులకై బహుమానమును గైకొనుము. (అని యొక హారము నిచ్చును)

బా—మహాప్రసాదము. అదిగో యువరాజుగారు వచ్చుచున్నారు.

నం—(ముందునకేగుచు) ధర్మాంగదా, ఏదీ ?

[ప్రవేశము:—ధర్మాంగదుడు]

నం—(కుమారుని చేరదీసికొనబోవును.)

ధ—అమ్మా! నమస్కారము.

ప్రదేశము:— సభామంటపము.

పట్టాభిషేక మహోత్సవము.

రా— మంత్రిసత్తమా! ముహూర్తకాలము సమీపించుచున్నయది. అన్నియును సిద్ధమయ్యెనా?

మం— దేవా! తమ యాజ్ఞానుసార మన్నియును సిద్ధమయ్యెను.

రా— విప్రోత్తము లెల్లరు విచ్చేసియుండిరా?

మం— చిత్తము.

రా— అయిన నింకఁ దడవేల? పురోహితుని రావించి, నా ముద్దుల తనయుఁడగు ధర్మాంగదునిఁ గూడఁ బిలువనంపుము.

మం— చిత్తము. సేవకా!

[ప్రవేశ మొక సేవకుఁడు.]

సే— దేవా! ఏమి సెలవు?

మం— శీఘ్రముగ, రాజపురోహితు నటకుఁ బ్రత్యేకముగఁ దోడ్కొనిరమ్ము.

సే— చిత్తము.

(నిష్క్రమించును.)

రా— సచివా! ధర్మాంగదునికిని, యీ రాజ్యాభిషేకమునకుఁ గీర్తి తెలిపితివా?

మం— ఇష్టమనియే, నా పుత్రునివలన వినియుంటిని.

రా— అగును. మిత్రుల యెడ మర్మములు లేక వర్తింతురు గదా.

గీ. ఎట్టి చింతలఁ బాపిన నిల్పుకొనుచు
చెల్మి మంచిది సకలము దెలుపుకొన్న
సన్నిహితులగు మిత్రుల యనుగు తోడ
త్రోయు పెద్దియు సాధించు చేపుమిదాలు.

ఆహా! మిత్రబాంధవ్యమునకు నేనొసంగిన పెద్దియు సేపునెమితేదని నొక్క
వక్కాణింప వచ్చును. అంతటఁ బుత్రప్రియమునాఁడె కలిసిన

స్నేహ మెన్నఁడును మఱువ నశక్యము. ధర్మాంగదుఁడు, తనజననితో మిత్రులఁగూడి యాటలనాడుచు సంతసంబును బొందక, యీరాజ్య భారమును బైనిడికొని యెట్లు కాలముఁబుచ్చ నగునని, పలుమరు నుడివియుండెనఁట.

మం—కొంత కాలమువఱకుఁ గష్టముగ నే యుండును. అందుల నాశ్చర్య మేమి ?

[సంధ్యావళీదేవియు, ధర్మాంగదుఁడును, మోహినియుఁ, జంద్రరేఖయు, మఱికొందఱు వనితలును, బ్రవేశింతురు.]

ధ—(తండ్రియొద్దకుఁ బోయి నమస్కరించును.)

రు—రాజాధిరాజువై, చిర కాలము సకలభాగ్యంబు లనుభవించుచు మనియుండెదవుగాక. (అని దీవించి మంత్రివైపునకుఁదిరిగి) పురోహితులు వచ్చియుండిరా ?

మం—అదిగో ! వచ్చుచున్నారు.

[ప్రవేశము:—పురోహితుఁడును, మఱికొందఱు బ్రాహ్మణులును.]

రు—(పురోహితునిగాంచి) ఆర్యా ! వేళయైనది కాదా ?

పు—అయినది. ఇకఁ దడవేల?

[ధర్మాంగదుని సింహాసనాసీనునిగఁ జేతురు.]

(బ్రాహ్మణులు, తల్లులు, రాజాప్తులు నెల్ల రాశీర్వదింతురు.)

(మంగళము పాడుచుండఁ దెర పడును.)

సంపూర్ణము.

ప్రమదామహోదయము

ఇది శ్రీ రామాత్య అయినాపురపు సోమేశ్వరరావుగారిచే రచియింపబడిన 7 అంకముల నూతన నాటకము. ఈ నాటకము పలుమారు పలువురిచే ప్రదర్శింపబడి ప్రశంసనొందినది. ఇందు శ్వేతకేతు, విజయసేనుని ప్రతిజ్ఞావాక్యములు వినిన, స్త్రీజాతికి గౌరవము, వీరిద్దరికిని గల ప్రేమ జేయుట్టి ప్రియురాలిని వివాహమాడుటకు దారితీయును. కథానాయకుడగు "ప్రియుడ" సమయానుగుణ్యముగా జూపించిన శౌర్య, ధైర్యములు లోకమును చకితముచేసిన "శాబాసు" అని యనకుండ నెవ్వరైన నుండగలరా? చంద్రికల సౌహార్ద్రాములు గాంచి శ్లాఘింపవలసినదే, విజయసేనుని ప్రతిజ్ఞానిర్వహణము గాంచి కొనియాడవలసినదే. శ్వేతకేతుని దుష్ప్రవర్తనము గాంచి ఛీ ఛీ యని తిరస్కరింపవలసినదే. నాటకము గాంచినవారు మాకు వ్రాసిన దానియందలి యభిప్రాయమిది. ప్రతివారును కొని చదువదగినది. కొద్దిప్రతులు మాత్రమే కలవు.

వెల రు 0—10—0

సంగీత

శ్రీకృష్ణరాయబారము

"శ్రీకృష్ణరాయబారము" మనకు తెలిసిన ప్రతి సామాన్యజనులకు కథ తెలిసినదే. రాయబారమును ప్రసిద్ధ సంగీతజ్ఞులు మహానుభావులచే నూతనముగా వ్రాయబడినది. పాత్రలు, సంభాషణలు సులభముగా నుండును. శ్రీకృష్ణుని రాయబారము, శ్రీకృష్ణుని యుక్తి ప్రయోగములు, కర్ణుని దానశీలము మొదలగునవి చదివి ఆనందింపగలరు. అట్లు చదివిన లాభము కలుగును. ప్రతివారును చదివి చూడుడు. కర్ణుని జన్మరహస్యమును శ్రీకృష్ణుడు, కుంతియు గూడ వానికి తెలియజెప్పి పాండవులతో కలియుమని బోధించగా కర్ణుడు చెప్పిన ధర్మములు విని తీరవలయును. ప్రతివారు కొని చదువవలెను.

వెల రు 0—12—0

కొండపల్లి వీరవెంకయ్య, బుక్కుసెల్లర్సు, ఇన్నీసుపేట, రాజమండ్రి.